

పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

Postal No: 3-78(D)-2026-2028

| RNI APTEL 2013/54510 |




Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 | సంచిక - 322 | పేజీలు - 08 | వెల - 05/- | గురువారం 19-11-2026

గ్రీన్ ఎనర్జీ కారిడార్ 3 పనులు వేగవంతం చేయాలి

విద్యుత్ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

- విద్యుత్ డిమాండ్‌కు తగినట్లు ముందస్తు ప్రణాళికలపై దిశానిర్దేశం
- విద్యుత్ ఛార్జీలు పెంచే ప్రసక్తే లేదని స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు
- ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాలపై పోలీసుల సహకారంతో కఠిన చర్యలు
- డిసెంబర్ నాటికి 10 లక్షల పీఎం సూర్యఘర్ కనెక్షన్ల లక్ష్యం
- రూ.21,838 కోట్లతో గ్రీన్ ఎనర్జీ కారిడార్-3 పనులు వేగవంతం



రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను ముందుగానే అంచనా వేసి, అందుకు తగిన ప్రణాళికలను రూపొందించి పకడ్బందీగా అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. వచ్చే ఆరు నెలల కాలంలో విద్యుత్ వినియోగం మరింత పెరిగే అవకాశం ఉన్నందున, రాష్ట్రంలో ఎలాంటి కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. బుధవారం అమరావతిలోని క్యాంప్ కార్యాలయంలో విద్యుత్ రంగంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమగ్ర సమీక్ష నిర్వహించారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఏప్రిల్ నుంచి నవంబర్ మధ్య కాలంలో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ 18.23 శాతం మేర పెరిగిందని అధికారులు సీఎంకు వివరించారు. ఎల్ నినో వంటి వాతావరణ మార్పుల వల్ల వర్షాకాలంలోనూ అనూహ్యంగా డిమాండ్ పెరిగిందని తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం, మిగతా 2లో



జగన్ ఆస్తుల కేసులో మరో చార్జిషీట్ దాఖలు

- వైఎస్ జగన్ ఆస్తుల కేసులో 10వ చార్జ్‌షీట్ దాఖలు చేసిన ఈడీ
- హైదరాబాద్‌లోని సీబీఐ ప్రత్యేక కోర్టులో అభియోగపత్రం సమర్పణ
- దాల్మియా సిమెంట్స్ వ్యవహారంలో మనీలాండరింగ్ ఆరోపణలపై దర్యాప్తు



2

వైసీపీ అధినేత జగన్ ఆస్తుల కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. దాల్మియా సిమెంట్స్ వ్యవహారానికి సంబంధించి

రేవంత్ పాలనతో తెలంగాణకు తీవ్ర నష్టం

- కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతింటున్నాయన్న కేటీఆర్
- సాగర్ ప్రాజెక్టు నుంచి ఏపీ 90 టీఎంసీల నీటి మళ్లింపునకు యత్నిస్తోందని ఆరోపణ
- జల్ జీవన్ మిషన్ పేరుతో నీటి వినియోగానికి కేంద్రం సహకరిస్తోందని విమర్శ
- తెలంగాణ సాగునీటి, తాగునీటి ప్రయోజనాలను దెబ్బతీసేలా కేంద్ర,



2



2

భారత నేవీ రక్షణ వ్యవస్థలు మరింత బలోపేతం..

● రక్షణ మంత్రిత్వ శాఖ, ఇజ్రాయెల్ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్ మధ్య కీలక ఒప్పందం ● రూ.1,976.40 కోట్లతో బరాక్ మిస్సైల్ వ్యవస్థల ఆధునికీకరణ ● సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ అప్‌గ్రేడ్‌తో పెరగనున్న నేవీ రక్షణ పరిధి ● నవంబర్ నెలలోనే భారత నౌకాదళానికి సంబంధించి మూడో భారీ ప్రాజెక్టు ● స్వదేశీ నౌకా నిర్మాణం, రక్షణ రంగానికి భారీగా పెరుగుతున్న ప్రాధాన్యం



2

కర్నూలు జీజీహెచ్ నుంచి డిశ్చార్జ్!

- రాప్తాడు పాఠశాలలో విద్యార్థినిపై దాడి కేసు నిందితుడు హేమంత్ జైలుకు తరలింపు
- కర్నూలు జీజీహెచ్‌లో చికిత్స అనంతరం కోలుకోవడంతో వైద్యుల డిశ్చార్జ్
- భారీ పోలీసు బందోబస్తు నడుమ అనంతపురం జిల్లా జైలుకు తరలించిన పోలీసులు

అనంతపురం జిల్లా రాప్తాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై దాడి చేసిన కేసులో

పులివెందులలో నామినేషన్ల వేళ ఉద్రిక్తత

-నామినేషన్లను అడ్డుకుంటున్నారంటూ పోలీసులను ప్రశ్నించిన వైసీపీ నేతలు
-సింహాద్రిపురం మండలంలో సర్పంచ్ అభ్యర్థిని అదుపులోకి తీసుకున్న వైనం

- పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లిలో వైసీపీ ర్యాలీ అడ్డగింత
- నిబంధనల మేరకే చర్యలన్న పోలీసులు, రోడ్డుపై బైఠాయించిన కార్యకర్తలు
- శాంతిభద్రతల దృష్ట్యా కడప ఎంపీ అవినాశ్ రెడ్డికి పోలీసుల నోటీసులు



2

ఆంధ్రప్రదేశ్‌లోని వైఎస్సార్ కడప జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు జగన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గ పరిధిలోని వేంపల్లి గ్రామంలో నామినేషన్ దాఖలు చేసేందుకు వైసీపీ శ్రేణులు చేపట్టిన ర్యాలీని పోలీసులు నిలిపివేశారు. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీశ్ రెడ్డి నివాసం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీని ప్రస్తుతం అమల్లో ఉన్న నిషేధాజ్ఞల కారణంగా పోలీసులు అడ్డుకున్నారు. నామినేషన్ల దాఖలుకు సమూహాలుగా వెళ్లడానికి అనుమతి లేదని పోలీసులు స్పష్టం చేశారు. పోలీసుల చర్యను వ్యతిరేకిస్తూ వైసీపీ కార్యకర్తలు, సతీశ్ రెడ్డి సోదరుడు విష్ణువర్ధన్

వాహనదారులకు బిగ్ అలర్ట్..

● టోల్‌ప్లాజాల వద్ద వాహన బీమా తనిఖీలకు ఎన్‌హెచ్ఏఐ సరికొత్త వ్యవస్థ ● ఢిల్లీలోని ముండ్కా టోల్‌ప్లాజా వద్ద పైలట్ ప్రాజెక్ట్ ● టోల్ దాటగానే వాహన్ డేటాబేస్ ద్వారా ఇన్సూరెన్స్ తనిఖీ ● గడువు ముగిసిన వాహనదారుల ఫోన్లకు నిమిషాల్లోనే ఎస్ఎంఎస్



2

వాహనదారులకు బిగ్ అలర్ట్..

వాహనానికి సరైన బీమా లేకుండా రోడ్లపైకి వస్తే ఇకపై తప్పించుకోవడం అసాధ్యం. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) టోల్‌ప్లాజాల వద్ద సరికొత్త నిఘా వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. వాహనానికి ఇన్సూరెన్స్ గడువు ముగిసినా లేదా సరైన పాలసీ లేకపోయినా టోల్ గేట్ దాటగానే యజమానులకు ఎస్ఎంఎస్ ద్వారా హెచ్చరికలు వెళ్తాయి. ప్రస్తుతం ఢిల్లీలోని అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్-2 (యూఈఆర్-2) పరిధిలోని ముండ్కా టోల్‌ప్లాజా వద్ద ఈ పైలట్ ప్రాజెక్టును ప్రయోగాత్మకంగా ప్రారంభించారు.


ఈ విధానం పూర్తిస్థాయిలో స్థిరపడిన తర్వాత దేశవ్యాప్తంగా ఉన్న అన్ని టోల్‌ప్లాజాలకు విస్తరించాలని ఎన్‌హెచ్‌ఏఐ భావిస్తోంది. టోల్ గేట్ దాటే ప్రతీ వాహనం వివరాలు నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) నిర్వహించే 'వాహన్' డేటాబేస్‌తో అనుసంధానమై ఉంటాయి. ఆటోమేటెడ్ బ్యాకెండ్ వ్యవస్థ ద్వారా ఆ వాహనానికి చెల్లుబాటు అయ్యే థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ఉందో? లేదో? క్షణాల్లో తనిఖీ చేస్తారు. ఒకవేళ పాలసీ గడువు ముగిసినట్లు తేలితే కొన్ని నిమిషాల్లోనే రిజిస్టర్డ్ మొబైల్ నంబరుకు ఎస్ఎంఎస్ సందేశం చేరుతుంది.

ఈ అలర్ట్‌లో వాహనం నంబర్, టోల్ దాటిన సమయం, ఇన్సూరెన్స్ గడువు ముగిసిన తేదీ వివరాలు ఉంటాయి. మోటారు వాహనాల చట్టం కింద భారీ జరిమానాల బారిన పడకుండా వెంటనే పాలసీని రెన్యూవల్ చేసుకోవాలని ఆ మెసేజ్‌లో సూచిస్తారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు నష్టపరిహారం అందడంలో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించడానికే ఈ కఠిన చర్యలు తీసుకుంటున్నారు.

మోటారు వాహనాల చట్టం ప్రకారం పబ్లిక్ రోడ్లపై తిరిగే వాహనాలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ తప్పనిసరి. ఇన్సూరెన్స్ లేకుండా పట్టుబడితే మొదటిసారి ప్రాథమిక ప్రీమియం మొత్తానికి మూడు రెట్లు లేదా రూ.5,000.. వీటిలో ఏది ఎక్కువైతే ఆ మొత్తం జరిమానా విధిస్తారు. రెండోసారి మళ్లీ అదే ఉల్లంఘనకు పాల్పడితే బేస్ ప్రీమియంకు ఐదు రెట్లు లేదా గరిష్ఠంగా రూ.10,000 వరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.

ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం

ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, తీసుకున్న నిర్ణయాలను ముఖ్యమంత్రి వివరించారు. విద్య, ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తున్నామని తెలిపారు. శాసనసభ స్పీకర్‌గా, మంత్రులుగా దళితులకు రాజకీయంగా తగిన అవకాశాలు కల్పించామని చెప్పారు. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌తో పాటు వివిధ కార్పొరేషన్లలోనూ అనేక అవకాశాలు కల్పించినట్లు వివరించారు.



వందేళ్ల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపకులపతిగా దళితుడికి అవకాశం కల్పించామని సీఎం తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంతో పాటు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, రాజీవ్‌గాంధీ ఐఐఐటీల్లోనూ ఎస్సీ, ఎస్టీలకు ఉపకులపతులుగా అవకాశాలు కల్పించామని వివరించారు. అర్హత, అవకాశం ఉన్న ప్రతి చోట ఎస్సీ, ఎస్టీలకు ప్రాతినిధ్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల మంజూరులోనూ ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి, ఆరోగ్యశ్రీ నిధుల్లో 50 శాతానికి పైగా ఎస్సీ, ఎస్టీల కోసం ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని సీఎం పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు, యంగ్ ఇండియా సమగ్ర గురుకుల పాఠశాలల ఏర్పాటుపై కమిటీ సభ్యులు ముఖ్యమంత్రిని అభినందించారు.

సమావేశంలో కమిటీ సభ్యులు డాక్టర్ మల్లు రవి, తాపీర్ గావ్, హరీశ్‌చంద్ర మీనా, అనిల్ ఫిరోజియా, అరుణ్‌కుమార్, దగ్గుమల్ల ప్రసాదరావుతో పాటు ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, పలువురు శాసనసభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పులివెందులలో నామినేషన్ల వేళ ఉద్రిక్తత

వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీశ్ రెడ్డి నివాసం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీని ప్రస్తుతం అమల్లో ఉన్న నిషేధాజ్ఞల కారణంగా పోలీసులు అడ్డుకున్నారు. నామినేషన్ల దాఖలుకు సమూహాలుగా వెళ్లడానికి అనుమతి లేదని పోలీసులు స్పష్టం చేశారు. పోలీసుల చర్యను వ్యతిరేకిస్తూ వైసీపీ కార్యకర్తలు, సతీశ్ రెడ్డి సోదరుడు విష్ణువర్ధన్ రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. నామినేషన్ దాఖలు చేసిన తర్వాతే అక్కడి నుంచి కదులుతామని వారు తేల్చిచెప్పారు.గతంలో మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల సమయంలో చోటుచేసుకున్న ఘటనలను దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో కడప ఎంపీ వై.ఎస్. అవినాశ్ రెడ్డికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. నామినేషన్ల ప్రక్రియ వేళ ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా, ముందస్తు జాగ్రత్త చర్యగా ఆయన బయటకు రావద్దని ఆ నోటీసులో ఆదేశించారు. ఒక పోలీసు అధికారి స్వయంగా ఎంపీ నివాసానికి వెళ్లి ఈ నోటీసును అందజేశారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

ఈ చర్యలపై ఎంపీ అవినాశ్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నామినేషన్ ప్రక్రియను అడ్డుకోవాలని పైనుంచి ఆదేశాలు ఏమైనా వచ్చాయా అని ఆయన పోలీసులను ప్రశ్నించారు. పులివెందుల మండలంలో సర్పంచ్ అభ్యర్థుల అరెస్టులను ఆయన తప్పుబట్టారు.

సింహాద్రిపురం మండలంలోని దేవతాపురంలో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న రమణయ్యతో పాటు ఆయన ప్రతిపాదకుడు శివప్రతాప్, మరొక వ్యక్తి బాబులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని వైసీపీ నేతలు ఆరోపించారు. అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయకుండా ఎందుకు అడ్డుకుంటున్నారని ఎంపీ అవినాశ్ రెడ్డి పోలీసు అధికారులను నిలదీశారు. ఈ పరిణామాలతో పులివెందుల పరిసర ప్రాంతాల్లో పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

గ్రీన్ ఎనర్జీ కారిడార్--3 పనులు వేగవంతం చేయాలి

వర్షాకాలంలోనూ అనూహ్యంగా డిమాండ్ పెరిగిందని తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం, ఇలాంటి సవాళ్లను ముందే ఊహించి అధిగమించేలా యంత్రాంగం సన్నద్ధం కావాలన్నారు. విద్యుత్ ఉత్పత్తి వ్యయాన్ని నియంత్రించడంతో పాటు మార్కెట్‌లో విద్యుత్ కొనుగోలు ధరలు తగ్గేలా చూడాలన్నారు. విద్యుత్ అవసరాల కోసం ప్రైవేటు సంస్థలపై ఆధారపడే పరిస్థితిని తగ్గించుకోవాలని, ప్రభుత్వ రంగ ప్రాజెక్టులను వేగంగా పట్టాలెక్కించాలని సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ ఛార్జీలు పెంచే ఆలోచన లేదని, దీనికి కట్టుబడి విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని తగ్గించే మార్గాలను అన్వేషించాలన్నారు. డిమాండ్, సరఫరా నిర్వహణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని దిశానిర్దేశం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చోరీలు పెరగడంపై ముఖ్యమంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాగి తీగల కోసం దుండగులు ట్రాన్స్‌ఫార్మర్లను దొంగిలిస్తున్నారని అధికారులు తెలుపగా, ఇలాంటి వారిపై అత్యంత కఠినంగా వ్యవహరించాలని సీఎం ఆదేశించారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తూ, రైతుల విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగించే వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని, పోలీసుల సహకారంతో సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులకు గట్టి గుణపాఠం చెప్పాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల పురోగతిని ముఖ్యమంత్రి సమీక్షించారు. 2024 జూన్ నుంచి ఇప్పటివరకు విద్యుత్

రంగంలో రూ.4.20 లక్షల కోట్ల విలువైన 103 ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. విశాఖపట్నంలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో మరో రూ.2.56 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలు కుదిరినట్లు పేర్కొన్నారు. కేవలం ఒప్పందాలకే పరిమితం కాకుండా, ఎంఓయూ కుదిరిన ప్రతి ప్రాజెక్టు క్షేత్రస్థాయిలో ప్రారంభమయ్యేలా ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. రూ.21,838 కోట్లతో చేపట్టనున్న గ్రీన్ ఎనర్జీ కారిడార్-3 ద్వారా 47 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్‌ను సరఫరా చేసే సామర్థ్యం లభిస్తుందని అధికారులు వివరించగా, తక్షణమే టెండర్లు పిలిచి రెండేళ్లలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో 36,050 మెగావాట్ల సామర్థ్యంతో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులను అందుబాటులోకి తేవాలని, పోలవరం పరిసరాల్లో గుర్తించిన 27 అనువైన ప్రాంతాలపై సమగ్ర అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. పీఎం సూర్యఘర్ పథకంలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలపాలన్నదే తమ లక్ష్యమన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వసతి గృహాలు, సాగునీటి ప్రాజెక్టుల కాలువ గట్లపై పెద్దఎత్తున సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 7.42 లక్షల ఇళ్లపై సోలార్ రూఫ్‌టాప్ పనులు పూర్తయ్యాయని అధికారులు తెలపగా, డిసెంబర్ నాటికి నిర్దేశిత 10 లక్షల లక్ష్యాన్ని చేరుకోవాలని సీఎం స్పష్టం చేశారు. పీఎం కుసుమ్ పథకం కింద చేపట్టిన ప్రాజెక్టుల సివిల్ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

వాట్సాప్‌లో కొత్త ఫీచర్.. ఇక గూగుల్ డ్రైవ్‌తో పనిలేదు!

ప్రముఖ ఇన్‌స్టంట్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ వాట్సాప్ తమ వినియోగదారుల కోసం సరికొత్త సాంకేతిక మార్పును తీసుకువస్తోంది. ఇప్పటివరకు చాట్లను భద్రపరుచుకునేందుకు థర్డ్ పార్టీ క్లౌడ్ సేవలైన గూగుల్ డ్రైవ్‌పై ఆధారపడాల్సి వచ్చేది. అయితే ఇకపై గూగుల్ డ్రైవ్ (+శీశీస్త్రశ్రీవ ణతీఅజవ) అవసరం లేకుండా, నేరుగా వాట్సాప్ సొంత సర్వర్లలోనే చాట్లను భద్రపరుచుకునే సరికొత్త 'డైరెక్ట్ బ్యాకప్' (ణఅతీవష్ డ్ఘిఎనబజూ) ఫీచర్‌ను సంస్థ సిద్ధం చేస్తోంది.

ఆంధ్రజ్యోతి కథనం ప్రకారం.. ఈ కొత్త ఫీచర్ ద్వారా ప్రతి వినియోగదారుడికి వాట్సాప్ తన సొంత సర్వర్లలో ఉచితంగా 2+దీ వరకు స్టోరేజ్ కేటాయించనుంది. ఈ సర్వర్లలో భద్రపరిచే బ్యాకప్ డేటాకు సైతం పూర్తిస్థాయిలో ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్ (జుఅన్-శీ-జుఅఎ జుఅఎతీఎజ్ఞఅశీఅ) రక్షణ కల్పిస్తున్నారు. దీనివల్ల వినియోగదారుల వ్యక్తిగత సంభాషణలు అత్యంత సురక్షితంగా ఉంటాయి. సాధారణ 2+దీ పరిమితి కంటే ఎక్కువ స్టోరేజ్ అవసరమైన వినియోగదారుల కోసం ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌లను ప్రవేశపెట్టనున్నారు. ఇందులో భాగంగా 'వాట్సాప్ వన్' (ఔష్ట్రఱాజూజూ ూఅవ) సబ్‌స్క్రిప్షన్ ద్వారా 100+దీ వరకు స్టోరేజ్ పొందవచ్చు. అలాగే ఇంకా భారీగా డేటా దాచుకోవాలనుకునే వారి కోసం 'మెటా వన్' (వీఱ్ఘి ూఅవ) ద్వారా గరిష్ఠంగా 4దీ వరకు స్టోరేజ్ వెసులుబాటు కల్పించనున్నట్లు సమాచారం.

రేవంత్ పాలనతో తెలంగాణకు తీవ్ర నష్టం: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ సాగునీటి, తాగునీటి ప్రయోజనాలను దెబ్బతీసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ... నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి దాదాపు 90 టీఎంసీల కృష్ణా నది నీటిని మళ్లించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ఈ ప్రక్రియకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరోక్ష సహకారం ఉంటోందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోదీ, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీరు వల్ల తెలంగాణ ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలుగుతోందని ఆయన విమర్శించారు. జల్ జీవన్ మిషన్ పేరుతో ఏపీ చేపడుతున్న నీటి వినియోగానికి కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇస్తోందని మండిపడ్డారు. గతంలో ఆంధ్ర పాలకుల కంటే రేవంత్ రెడ్డి పాలనలోనే రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరుగుతోందని అన్నారు. సాగర్ ప్రాజెక్టు వద్ద గత ఏడాది కాలంగా జరుగుతున్న పనులపై తెలంగాణ ప్రభుత్వానికి సమాచారం లేదా? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఏపీ నీటి మళ్లింపు యత్నాలను అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకుందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు (కేఆర్ఎంబీ) అధికారికంగా ఏమైనా ఫిర్యాదు చేశారా? అని నిలదీశారు. అలాగే రాష్ట్ర తాగునీటి అవసరాల నిమిత్తం మిగిలిన 40 టీఎంసీల కేటాయింపులను కోరుతూ ప్రభుత్వం వెంటనే కేఆర్ఎంబీకి లేఖ రాయాలని అన్నారు.

జగన్ ఆస్తుల కేసులో మరో చార్జిషీట్ దాఖలు

(మొదటి పేజీ తరువాయి)

చోటుచేసుకుంది. దాల్మియా సిమెంట్స్ వ్యవహారానికి సంబంధించి హైదరాబాద్‌లోని సీబీఐ ప్రత్యేక కోర్టులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కొత్తగా చార్జ్‌షీట్ దాఖలు చేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద ఈడీ సమర్పించిన పదో చార్జ్‌షీట్ ఇది. ఇందులో జగన్‌తో పాటు దాల్మియా సిమెంట్స్ ప్రతినిధి పునీత్ దాల్మియా తదితరులను నిందితులుగా పేర్కొంది. గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కడప జిల్లాలో 417 హెక్టార్ల సున్నపురాయి గనుల లీజుల కేటాయింపునకు ప్రతిఫలంగా.. జగన్‌కు చెందిన రఘురాం సిమెంట్స్ (తర్వాతి కాలంలో భారతి సిమెంట్స్)లో దాల్మియా సంస్థ రూ.95 కోట్ల మేర పెట్టుబడులు పెట్టినట్లు సీబీఐ గతంలోనే కేసు నమోదు చేసింది. ఆ కేటాయింపుల ద్వారా జగన్ సుమారు రూ.150 కోట్ల మేర లబ్ధి పొందారని సీబీఐ ఆరోపించింది. అనంతరం రఘురాం సిమెంట్స్ వాటాలను ఫ్రెంచ్ కంపెనీ పార్ఫిసిమ్‌కు విక్రయించగా వచ్చిన మొత్తంలో రూ.55 కోట్లు హవాలా మార్గంలో జగన్‌కు చేరాయని దర్యాప్తు సంస్థలు పేర్కొన్నాయి. ఈ అంశాలపైనే ఈడీ మనీలాండరింగ్ కోణంలో లోతైన విచారణ జరిపింది. గతంలో కొన్ని సాంకేతిక కారణాలతో అభియోగపత్రాలు వెనక్కి రాగా, తాజాగా ఈడీ పూర్తి స్థాయి ఆధారాలతో న్యాయస్థానంలో చార్జ్‌షీట్ సమర్పించింది. న్యాయస్థానం దీనిని పరిగణనలోకి తీసుకున్న తర్వాత నిందితులకు సమన్లు జారీ చేసే అవకాశముంది.

కర్నూలు జీజీహెచ్ నుంచి డిశ్చార్జ్

(మొదటి పేజీ తరువాయి)

అనంతపురం జిల్లా రాప్తాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై దాడి చేసిన కేసులో నిందితుడు హేమంత్‌ను పోలీసులు అనంతపురం జిల్లా జైలుకు తరలించారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్)లో చికిత్స పొందుతున్న అతడి ఆరోగ్యం నిలకడగా ఉండటంతో వైద్యులు డిశ్చార్జ్ చేశారు. దీంతో పోలీసులు అతడిని తమ అదుపులోకి తీసుకుని, భారీ బందోబస్తు మధ్య అనంతపురం జిల్లా జైలుకు తరలించి జ్యుడీషియల్ రిమాండ్‌కు అప్పగించారు. కొన్ని రోజుల క్రితం పాఠశాల తరగతి గదిలోకి చొరబడిన హేమంత్... విద్యార్థినిపై ఎలక్ట్రిక్ రంపంతో దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో ఆమెను కాపాడేందుకు ప్రయత్నించిన మరో విద్యార్థికి కూడా గాయాలయ్యాయి. అనంతరం నిందితుడిని ఆత్మకూరు అటవీ ప్రాంతంలో పట్టుకునే క్రమంలో పోలీసులపై దాడికి యత్నించగా, ఆత్మరక్షణ కోసం పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన హేమంత్‌కు అనంతపురం ఆసుపత్రిలో ఇన్ఫెక్షన్ కారణంగా కుడి కాలు తొలగించారు. అనంతరం ఊపిరితిత్తుల్లో రక్తం గడ్డకట్టడంతో పరిస్థితి విషమించి, నవంబర్ 13న మెరుగైన చికిత్స కోసం కర్నూలు జీజీహెచ్ కార్డియాలజీ ఐసీయూకు తరలించారు. కర్నూలు ఆసుపత్రిలో ఐదు రోజుల ప్రత్యేక చికిత్స తర్వాత నిందితుడు కోలుకున్నాడు. ఈ సందర్భంగా కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ.. "నిందితుడి బీపీ, పల్స్ రేటు సాధారణ స్థితికి వచ్చాయని, కాలికి అయిన గాయం కూడా పూర్తిగా మానిందని ఆయన వెల్లడించారు." హేమంత్ ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన నివేదికను అనంతపురం న్యాయస్థానానికి సమర్పించనున్నారు. మరోవైపు దాడిలో తీవ్రంగా గాయపడిన విద్యార్థిని ప్రస్తుతం బెంగళూరులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకుంటోంది. నిందితుడు జైలుకు చేరడంతో పోలీసులు తదుపరి దర్యాప్తును వేగవంతం చేశారు.

భారత నేవీ రక్షణ వ్యవస్థలు మరింత బలోపేతం..

భారత నౌకాదళ యుద్ధనౌకల్లోని రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా రక్షణ మంత్రిత్వ శాఖ కీలక అడుగు వేసింది. నౌకల్లో ఉండే 'బరాక్ పాయింట్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్' సమగ్ర ఆధునికీకరణ, నిర్వహణ కోసం ఇజ్రాయెల్ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్ (ూూ×) సంస్థతో ప్రభుత్వం భారీ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్టు మొత్తం విలువ రూ.1,976.40 కోట్లు అని రక్షణ శాఖ అధికారిక ప్రకటనలో వెల్లడించింది. రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ సమక్షంలో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందం ద్వారా భారత యుద్ధనౌకల్లోని బరాక్ క్షిపణి వ్యవస్థకు సంబంధించి హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ రెండింటినీ సమగ్రంగా అప్‌గ్రేడ్ చేయనున్నారు. పాతబడిపోయిన విడిభాగాల స్థానంలో అత్యాధునిక వ్యవస్థలను తీసుకురానున్నారు. దీనివల్ల నౌకాదళానికి శత్రు దేశాల విమానాలు, క్షిపణి దాడులను సమర్థంగా అడ్డుకునే గగనతల రక్షణ (ూూఅ-ూూఅతీణవటవఅఎవ) సామర్థ్యం గణనీయంగా పెరుగుతుంది. భారత సైనిక సేకరణ నిబంధనలలోని 'ఇతర మూలధన సేకరణ' విధానం కింద ఈ ఒప్పందాన్ని ఖరారు చేశారు. ప్రస్తుత నవంబర్ నెలలోనే భారత నౌకాదళానికి సంబంధించి ఇది మూడో కీలక ఒప్పందం కావడం విశేషం. కొద్ది రోజుల క్రితం, నవంబర్ 11న కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌తో రక్షణ శాఖ రూ.498.58 కోట్ల విలువైన ఒప్పందం చేసుకుంది. బ్రహ్మపుత్ర క్లాస్ యుద్ధనౌక అయిన 'ఐఎన్ఎస్ బెత్వా' మరమ్మతులు, ఇంజిన్ ఆధునికీకరణ కోసం దీనిని కుదుర్చుకున్నారు. ఇందులో భాగంగా నౌకలోని పాత స్టీమ్ ప్రొపల్షన్ స్థానంలో సరికొత్త డీజిల్ ఇంజిన్ ప్రొపల్షన్ వ్యవస్థను అమర్చనున్నారు. అంతేకాకుండా, అత్యాధునిక ఆయుధ సంపత్తిని జోడించడం ద్వారా ఐఎన్ఎస్ బెత్వా కార్యాచరణ సామర్థ్యాన్ని మరింత పెంచనున్నారు. అంతకుముందు నవంబర్ 2న రక్షణ శాఖ దేశీయ షిప్‌యార్డులతో ఏకంగా రూ.53,866.50 కోట్ల విలువైన భారీ ప్రాజెక్టును ఖరారు చేసింది. భారత నౌకాదళం కోసం స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించే 8 నెక్స్ట్ జనరేషన్ కార్వెట్‌ల (చీ+జ) నిర్మాణం కోసం రెండు ప్రభుత్వ రంగ సంస్థలకు బాధ్యతలు అప్పగించారు. కోల్‌కతాకు చెందిన గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ (+ూజు) ఐదు కార్వెట్‌లను, గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ (+ూూ) మూడు కార్వెట్‌లను నిర్మించనున్నాయి. ఈ భారీ ప్రాజెక్టు ద్వారా రాబోయే 10 ఏళ్ల కాలంలో షిప్‌యార్డుల్లో దాదాపు 72 లక్షల పనిదినాలు, అనుబంధ పరిశ్రమలు మరియు ఎంఎస్ఎంఈలలో సుమారు 460 లక్షల పనిదినాల ఉపాధి లభించనుంది. భారత నౌకాదళమే స్వయంగా డిజైన్ చేసి, పోటీ బిడ్డింగ్ ద్వారా

నన్ను గెలిపిస్తే రామదుర్గంలో కళ్యాణమఠం కట్టిస్తా.


-గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.. స్వతంత్ర అభ్యర్థి ఉప్పర విజయ్ (టైలర్).

ఆదోని (పల్లె వెలుగు): ఆలూరు నియోజకవర్గంలోని రామదుర్గం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా ఉప్పర విజయ్ (టైలర్) నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తనకు ఒకసారి అవకాశం ఇచ్చి, ఆలోచించి ఓటు వేసి గెలిపించాలని కోరారు. రామదుర్గం గ్రామంలో తాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీలు, సీసీ రోడ్లు తదితర అనేక సమస్యలు ఉన్నాయని విజయ్ తెలిపారు. ప్రజలు తనను గెలిపిస్తే గ్రామంలోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామానికి ప్రధానమైన సుమారు రెండున్నర కిలోమీటర్ల రహదారి అధ్వానంగా మారిందని, తాను గెలిస్తే ఆ రహదారి నిర్మాణానికి కృషి చేస్తానని చెప్పారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా రామదుర్గం గ్రామంలో శుభకార్యాలు నిర్వహించుకునేందుకు సరైన కళ్యాణమఠం లేదని పేర్కొన్నారు. ప్రజలు తనను గెలిపిస్తే గ్రామంలో కళ్యాణమఠం నిర్మించేందుకు కృషి చేసి, ఆ హామీని తప్పకుండా నెరవేర్చుతానని విజయ్ స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని, తన అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని ఆయన రామదుర్గం ప్రజలను కోరారు.



నిత్య అన్నదానానికి రూ.50 వేల విరాళం

పాణ్యం నవంబర్ 18 పల్లె వెలుగు : మండలంలోని ఎస్. కొత్తూరు గ్రామంలో వెలసిన



ప్రముఖ శైవక్షేత్రం శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమానికి బుధవారం రూ.50 వేల విరాళం అందజేసినట్లు ఆలయ ఈఓ రామకృష్ణ తెలిపారు.హైదరాబాద్‌కు చెందిన దివంగత కుప్పా శేషయ్య, కుప్పా రంగమ్మ, కుప్పా నాగయ్యల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కుప్పా వెంకటేశ్వరరావు, ఆయన సతీమణి కుప్పా రమాదేవి ఈ విరాళాన్ని అందించారు. స్వామివారు తమ ఇంటి ఇలవేల్పు కావడంతో కార్తీక పౌర్ణమి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు ఈ మొత్తాన్ని సమర్పించినట్లు తెలిపారు.విరాళం అందించిన దాతలకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో పూజలు నిర్వహించి, శేషవస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరావు,దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విజ్ఞానంతో వికసించే గ్రంథాలయాలు
విద్యార్థులకు ప్రతిభా పోటీలు

పల్లెవెలుగు దినపత్రిక గడివేముల శాఖ గ్రంథాలయం నందు 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం గ్రంథాలయ అధికారి వి. వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో



ఆయా స్కూల్లో 8వ తరగతి, 9వ తరగతి, 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు "గ్రామాభివృద్ధిలో గ్రామపంచాయతీ పాత్ర"అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడమైనది. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు 20వ తేదీన ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతి ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేయునట్లు గ్రంథాలయాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా స్కూల్ హెడ్మాస్టర్లు మరియు స్కూల్ టీచర్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

టిప్పర్ల వేగానికి మూగజీవాల మృత్యువాత..

వేగంతో నడిపే డ్రైవర్ల పై చర్యలు తీసుకోవాలి

మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని గాజులపల్లె – నంద్యాల రహదారిపై బుధవారం వేకువజామున దున్నపోతును టిప్పర్ ఢీకొని మృతి చెందిందని స్థానికులు తెలిపారు. టిప్పర్ల మితిమీరిన వేగానికి మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అమ్మవార్లకి వదిలే దున్నపోతులు ఇప్పటివరకు ఐదు చనిపోయాయని ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి అతివేగంగా టిప్పర్లను నడిపే డ్రైవర్ల పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



రామదుర్గం గ్రామ అభివృద్ధే నా లక్ష్యం.

-ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు.. సోలార్ లైట్ల ఏర్పాటు.. మెరుగైన రహదారులు.

-స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కాకర్ల బాలమ్మ.

ఆదోని (పల్లె వెలుగు): ఆలూరు నియోజకవర్గంలోని రామదుర్గం గ్రామ పంచాయతీ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా కాకర్ల బాలమ్మ పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ రామదుర్గం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్య ఉండకూడదనే ఉద్దేశంతో 2017లో సుమారు రూ.35 లక్షల వ్యయంతో తమ కుటుంబం ఆధ్వర్యంలో గ్రామ నడిబొడ్డున వాటర్ ట్యాంక్ నిర్మించినట్లు బాలమ్మ తెలిపారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతోనే ప్రస్తుతం సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని చెప్పారు.

తాను సర్పంచ్‌గా గెలిస్తే గ్రామంలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గ్రామంలో చీకటి లేకుండా అవసరమైన ప్రాంతాల్లో సోలార్ లైట్లు ఏర్పాటు చేయడం తన ప్రధాన లక్ష్యాల్లో ఒకటని



పేర్కొన్నారు.

రామదుర్గం గ్రామంలో సుమారు 80 శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, రైతులు పొలాలకు వెళ్లేందుకు సరైన రహదారులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బాలమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకుని గ్రామం నుంచి పొలాలకు వెళ్లే రహదారులను మెరుగుపరిచేందుకు కృషి చేస్తానన్నారు.

అలాగే గ్రామంలోని విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు అందించి, వారు ఉన్నత విద్యను అభ్యసించేలా ప్రోత్సహించడమే తన లక్ష్యమని తెలిపారు. రామదుర్గం గ్రామాన్ని పచ్చదనం, పరిశుభ్రతతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని చెప్పారు.

"మా నినాదం ఒక్కటే.. న్యాయం. మా నినాదం శాంతి.. మా మార్గం ప్రజాసేవ" అని బాలమ్మ పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం తనకు ఒక అవకాశం ఇవ్వాలని, ఓటర్లు ఆలోచించి తనకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు.

"అభివృద్ధే మా లక్ష్యం.. ప్రజాసేవే మా ధ్యేయం" అని కాకర్ల బాలమ్మ స్పష్టం చేశారు.

ఓటు హక్కు విలువను విద్యార్థి దశ నుంచే తెలుసుకోవాలి

- ప్రజాస్వామ్య స్ఫూర్తితో బాధ్యతాయుతమైన ఓటర్లుగా ఎదగాలి

- ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌ల పోటీల విజేతలకు సర్టిఫికెట్ల ప్రదానం

- పాణ్యం ఎన్నికల అధికారి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో విద్యార్థి దశ నుంచే ప్రజాస్వామ్య విలువలు, ఎన్నికల ప్రక్రియ, ఓటు హక్కు ప్రాధాన్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని పాణ్యం నియోజకవర్గ ఎన్నికల అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌ల (ఈఎల్‌సీ) ఆధ్వర్యంలో పాణ్యం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన 20 మంది విద్యార్థులకు ఆయన మెరిట్ సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. స్వచ్ఛమైన ఓటరు జాబితా ఆవశ్యకత, ఓటు హక్కు వినియోగం వంటి అంశాలపై తెలుగు, ఆంగ్లం, హిందీ భాషల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించామన్నారు. అలాగే ఓటరు జాబితా తయారీ, ఈవీఎం, వీవీప్యాట్ పనితీరు, పోలింగ్ ప్రక్రియ, ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై క్విజ్ పోటీలు పెట్టి విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీశామని తెలిపారు.



విద్యాసంస్థల స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి నియోజకవర్గ స్థాయిలో పోటీలు నిర్వహించి, ఇందులో గెలుపొందిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు జేసీ వివరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరుల భాగస్వామ్యం ఎంతో కీలకమని, యువత, విద్యార్థులు ప్రజాస్వామ్య స్ఫూర్తిని అలవర్చుకొని భవిష్యత్తులో బాధ్యతాయుతమైన ఓటర్లుగా ఎదగాలని సూచించారు. విద్యాసంస్థల్లో ఇటువంటి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడం ద్వారా ఎన్నికల పట్ల పూర్తిస్థాయి చైతన్యం తీసుకురావచ్చని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కల్లూరు తహశీల్దార్ కే. ఆంజనేయులు, వనజ కుమారి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఊరి అభివృద్ధే అజెండా.. ప్రజాసేవే లక్ష్యం!

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో పదవి ఉంటేనే ప్రజలకు సేవ చేయాలా..? అధికారం ఉంటేనే అభివృద్ధి పనులు చేపట్టాలా..? అన్న ఆలోచనలకు భిన్నంగా సాగుతున్నారు బొమ్మన మధుమోహన్ రెడ్డి. తాను సంపాదించిన దాంట్లో కొంత భాగాన్ని పుట్టిన ఊరితోపాటు చుట్టుపక్కల గ్రామాల అభివృద్ధికి వెచ్చిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. స్వగ్రామం ఉప్పలపాడుతో పాటు ఉయ్యాలవాడ, ఎన్.కొంతలపాడు, బుక్కాపురం గ్రామాల అభ్యున్నతికి తనవంతు సహకారం అందిస్తున్నారు. రాజకీయ నాయకుడి తరహాలో ప్రజల సమస్యలపై స్పందిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నారు. మాటలకే పరిమితం కాకుండా చేతల్లో సేవను చూపిస్తున్నారు.



నాలుగు గ్రామాల అభివృద్ధికి 5 కోట్ల చేయూత!

గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారం నుంచి ఆలయాల అభివృద్ధి వరకు అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఉప్పలపాడులో కర్రెమ్మ, మారెమ్మ, సుంకులమ్మ ఆలయాల నిర్మాణానికి రూ.7 లక్షలు ఖర్చు చేశారు. ఉయ్యాలవాడలో రూ.6 లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. కొండపై వెలసిన వెంకటేశ్వరస్వామి



ఆలయ ప్రాంగణంలో బోరు, మోటారు ఏర్పాటు చేయించారు. వాల్మీకి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ, అభివృద్ధి పనులకు రూ.5 లక్షలతో భూమిపూజ చేశారు. ఉప్పలపాడులో దర్గా నిర్మాణానికి రూ.6 లక్షలు అందించారు.

యువత భవిష్యత్తుకు భరోసా.. ఉద్యోగాల కల్పనకు కృషి!

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్న యువతకు అండగా నిలుస్తున్నారు. పేద కుటుంబాలకు చెందిన ఇంజినీరింగ్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందించి విద్యాభివృద్ధికి తోడ్పడ్డారు. విప్రో, ట్యాబ్, జెమిని, ఇన్ఫోసిస్ వంటి సంస్థల్లో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సహకరించారు. యువతకు ఉపాధి లభిస్తే కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నారు.

రైతుల బాటకు రహదారులు.. పేదల ఇంటికి ఆర్థిక సాయం!

రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో వ్యవసాయ రహదారుల నిర్మాణానికి సహకరిస్తున్నారు. ఎన్.కొంతలపాడు గ్రామంలో గోశాల భవనాల నిర్మాణానికి రూ.10 లక్షలతో పనులు ప్రారంభించారు. పేద కుటుంబాల్లో వివాహాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నారు. వివిధ గ్రామాల్లో పండుగలు, ఉత్సవాల నిర్వహణకు రూ.1.50 లక్షలు వెచ్చించారు. కరోనా విపత్కర సమయంలోనూ పేదలకు భోజనం, ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.

సంపాదనలో కొంత సమాజం కోసమే!

ఎంసీఏ, ఎల్ఎల్బీ ఉన్నత విద్యను అభ్యసించిన బొమ్మన మధుమోహన్ రెడ్డి అలగనూరు రిజర్వాయర్‌లో కాంట్రాక్టరుగా పనిచేస్తున్నారు. వృత్తిపరంగా ఎంత బిజీగా ఉన్నప్పటికీ గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యలను విస్మరించకుండా తనవంతు సహకారం అందిస్తున్నారు. నాలుగు గ్రామాల్లో సుమారు రూ.5 కోట్లతో వివిధ అభివృద్ధి, సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు వివరాలు వెల్లడిస్తున్నాయి.

ప్రజాసేవే నిజమైన సంతృప్తి

'నాకు ఉన్నదాంట్లో పది మందికి సాయం చేయాలన్నదే నా ఆశయం. నేను పుట్టిన ఊరు అభివృద్ధి చెందాలి. పేదల కళ్లల్లో ఆనందం కనిపించాలి. నిరుద్యోగ యువతకు ఉపాధి లభించాలి. గ్రామాల్లో తాగునీరు, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలు మెరుగుపడాలి. గ్రామాల అభివృద్ధికి నా వంతు సహకారం ఎప్పటికీ కొనసాగిస్తా. ప్రజలకు సేవ చేయడంలోనే నాకు నిజమైన సంతృప్తి ఉంది' అని బొమ్మన మధుమోహన్ రెడ్డి పేర్కొంటున్నారు.

స్వగ్రామానికే పరిమితం కాకుండా పొరుగున ఉన్న గ్రామాల అభివృద్ధికి సైతం చేయూతనిస్తూ సాగుతున్న ఆయన సేవా కార్యక్రమాలు స్థానికంగా చర్చనీయాంశంగా నిలుస్తున్నాయి.

సర్పంచ్ పదవులకు నామినేషన్లు ప్రారంభం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 18: బండి ఆత్మకూరు మండలంలో సర్పంచ్ పదవులకు పదవులకు నామినేషన్లను దాఖలు చేశారు.



సంబంధించి పలువురు అభ్యర్థులు బుధవారం తమనామినేషన్లను ఎన్నికల అధికారులకు సమర్పించారు. బండి ఆత్మకూరులో స్వతంత్ర అభ్యర్థిగా ఇలియాస్ తన నామినేషన్ పత్రాన్ని ఎన్నికల అధికారికి సమర్పించారు. ఏ కోడూరు మీకోడూరు సోమయాజుల పల్లె నారాయణపురం గ్రామపంచాయతీకి నలుగురు, చిన్నదేవలాపురం గ్రామపంచాయతీకి ఇద్దరు చొప్పున సర్పంచి పదవులకు నామినేషన్లను ఎన్నికల అధికారులకు సమర్పించారు. ఎర్రగుంట్ల గ్రామపంచాయతీకి సంబంధించి 9 వార్డులకు అభ్యర్థులు బండి ఆత్మకూరు క్లస్టర్ లో తమ నామినేషన్లను అధికారులకు సమర్పించారు. వెంగళరెడ్డిపేట గ్రామపంచాయతీలో ఏడు వార్డులకు అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు.

పకడ్బందీగా ఏర్పాట్లు

బండి ఆత్మకూరు మండలంలో గ్రామపంచాయతీ సర్పంచ్ పదవులకు సంబంధించి నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే పంచాయతీలలో అధికారులు పకడ్బందీగా

ఏర్పాటు చేశారు. బండి ఆత్మకూరు మండలంలోని 20 గ్రామ పంచాయతీలను ఏడు క్లస్టర్లుగా విభజించారు. ఒక్కొక్క క్లస్టర్ ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేకంగా పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు. అభ్యర్థులు తమ నామినేషన్లు వేసేందుకు ముహూర్త బలం బుధవారం నాడు సరిగా లేకపోవడంతో చాలామంది అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు ముందుకు రాలేదు. గురువారం నామినేషన్ల ప్రక్రియ జోరు అందుకునే అవకాశం ఉంది. చాలా గ్రామాలలో ఇప్పటికే అభ్యర్థుల ఎంపిక విషయంలో ఇరు పార్టీలకు చెందిన నాయకులు తల మునకలు అవుతూ ఉన్నారు.

రైతుల కోసం ఎరువుల బుకింగ్‌కు ప్రత్యేక సహాయ కేంద్రం

- ఎఫ్ఎఫ్ఎస్ (ఖీఖీూ) యాప్‌పై రైతులకు అవగాహన.. రిజిస్ట్రేషన్ నుంచి ఎరువుల బుకింగ్ వరకు ఉచిత సహకారం!



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రైతులకు ఎరువుల పంపిణీలో మరింత పారదర్శకత, సౌలభ్యం కల్పించడంతో పాటు ప్రతి రైతుకు సకాలంలో ఎరువులు అందించాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ (ఖీఖీూ) విధానంలో భాగంగా నంద్యాల జిల్లా వ్యవసాయ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో జిల్లా, డివిజన్ స్థాయిలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేస్తూ జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం ఆదేశాలు జారీ చేసింది. అదేవిధంగా మండల స్థాయిలోనూ ప్రతి ఎరువుల రిటైల్ డీలర్ వద్ద రైతులకు సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసి, ఎఫ్ఎఫ్ఎస్ యాప్ వినియోగంపై అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు సూచించింది. ఈ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా నందికొట్కూరు పట్టణంలోని శ్రీ లక్ష్మీ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణంలో రైతుల కోసం ప్రత్యేకంగా ఎఫ్ఎఫ్ఎస్ రైతుల సహాయ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ కేంద్రం ద్వారా రైతులకు ఫార్మర్ ఐడీ (ఖీుఖీతీఎవతీ ×ణ) సృష్టించడం, ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌లో రైతుల రిజిస్ట్రేషన్, భూమి వివరాల పరిశీలన, పంట ఎంపిక, అవసరమైన ఎరువుల ఎంపిక, ఆన్‌లైన్ ఎరువుల బుకింగ్ తదితర సేవల్లో ఉచితంగా సహకారం అందించనున్నారు. రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్, రైతు రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన మొబైల్ నంబర్ ఈ వివరాలతో సంబంధిత పత్రాలను తీసుకుని సహాయ కేంద్రాన్ని సంప్రదించి అవసరమైన సేవలను పొందవచ్చు. ఈ కేంద్రంలో సహాయ కేంద్రం అసిస్టెంట్‌గా గుజ్జుల గణేష్ నాయుడు (దీ.ఎవఎష్ట) రైతులకు రిజిస్ట్రేషన్, ఎఫ్ఎఫ్ఎస్ బుకింగ్ ప్రక్రియపై అవసరమైన మార్గదర్శకత్వం, సహాయ సహకారాలు ఉచితంగా అందించనున్నారు. సంప్రదించవలసిన మొబైల్ నంబర్: 8971982531. ఈ సందర్భంగా రైతులందరూ ఎఫ్ఎఫ్ఎస్ విధానంపై అవగాహన పెంచుకొని, తమ ఫార్మర్ ఐడీలను నమోదు చేసుకొని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం యాప్ ద్వారా ఎరువుల బుకింగ్ చేసుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.

రైల్వే డబుల్ లైన్ ప్రాజెక్టుల పనులకు భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రైల్వే డబుల్ లైన్ పనులకు భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ పేర్కొన్నారు. బుధ వారం రైల్వే డబుల్ లైన్ పనులకు భూసేకరణ పై కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాశ్రీశ్రీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... డబుల్ లైన్ రైల్వే పనుల నిర్వహణ కోసం భూ సేకరణ త్వరగతిన పూర్తి చేసి రైల్వే శాఖకు సంబంధిత భూమిని అందజేయాలని ఆదేశించారు... ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ..మహబూబ్‌నగర్--డోన్ రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టు కర్నూలు జిల్లాలో కర్నూలు రూరల్, కల్లూరు, వెల్దుర్తి మండలాల పరిధిలో కొనసాగుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఎకరాల భూసేకరణకు సంబంధించిన అవార్డు ప్రక్రియ చివరి దశలో ఉందని, భూసేకరణకు సంబంధించి అవార్డు ఎంక్వైరీ పూర్తయిందని, రైల్వే శాఖ నుంచి ఆమోదం లభించిన వెంటనే అవార్డు పాస్ చేసి, తదుపరి భూములను రైల్వే శాఖకు అప్పగించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అదనపు భూసేకరణకు సంబంధించి పెగ్ మార్కింగ్ ప్రక్రియను నాలుగు రోజుల క్రితమే పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ, నవంబర్ 24వ తేదీలోగా అదనపు భూసేకరణకు సంబంధించిన ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు.

బాల్య వివాహాలతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి

బనగానపల్లె , నవంబర్ 18,పల్లెవెలుగు బాల్య చట్టబద్ధమైన దత్తత (లీగల్ అడాప్షన్) విషయాలపై



వివాహాల వల్ల బాలికల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని, కమ్యునికేషన్ లోపం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఉమాదేవి అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో బాల్య వివాహాలు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమాదేవి మాట్లాడుతూ కమ్యునికేషన్ లోపంతో బాల్య వివాహాలు జరగడం వల్ల బాలికలు తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారని, తక్కువ వయసులో గర్భధారణ, పోషకాహార లోపం, విద్యా అవకాశాల నష్టం వంటి సమస్యలు బాల్య వివాహాలతో ముడిపడి ఉంటాయని తెలిపారు. మగ పిల్లలకు 21 సంవత్సరాలు, ఆడపిల్లలకు 18 సంవత్సరాలు పూర్తయిన తర్వాత వివాహాలు చేయాలన్నారు బాల్య వివాహాలు చట్టబద్ధంగా నేరమని బాల్య వివాహాలు చేస్తే శిక్ష ఆర్హులు అవుతారని తెలిపారుపిల్లల దత్తత విషయంలో చట్టబద్ధమైన ప్రక్రియ ద్వారానే దత్తత తీసుకోవాలన్నారు. పిల్లల భద్రత, హక్కులు, సంక్షేమం పరిరక్షించబడతాయని వివరించారు.బాల్య వివాహాల నివారణ, పిల్లల రక్షణ, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, పోక్సో (ూూజూూ) చట్టం, పిల్లల దత్తత వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా వైద్యశాల వైద్యులు డాక్టర్ శైలజ ,ఇంచార్జి సీడీపీవో నాగ సుంకమ్మ, బాలల సంరక్షణ విభాగం నుంచి లీగల్ ఆఫీసర్ సుదర్శన్, సోషల్ వర్కర్ ఓబుళమ్మ, అవుట్రీచ్ వర్కర్ సునంద కుమారి ,ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శైలజ, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

దొర్నిపాడు మండల ప్రజలకు ఎస్ఐ వరప్రసాద్ హెచ్చరిక



దొర్నిపాడు నవంబర్ 18 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండల ప్రజా పరిషత్ ఆఫీస్ నందు గురువారం జరగబోయే ఎంపీటీసీలు, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, కో ఆప్షన్ మెంబర్ల ఎన్నికకాబడి ప్రమాణ స్వీకారానికి వచ్చే ఎంపీటీసీ అభ్యర్థులకు, ప్రజలకు రాజకీయ నాయకులకు దొర్నిపాడు ఎస్సై వరప్రసాద్ పోలీసువారి రూల్స్ నువివరిస్తూహెచ్చరిక జారీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొర్నిపాడు మండలంలో ప్రస్తుతం గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్లు, పరిశీలన జరుగుతున్నందున ఎన్నికల కోడ్, మరియు ంవష 163 దీఛీూూ (144 జతీూూజ), 30 పోలీస్ ఆక్ట్ అమల్లోఉన్నది.కావున ప్రమాణ స్వీకారానికి వచ్చే ఎన్నికైన ఎంపీటీసీలు,వారివెంటబంధువులు,గ్రామంలోగలప్రజలుగుంపులుగ కార్యక్రమానికి రాకూడదు. ప్రమాణస్వీకారానికిముందుఅయిపోయినతర్వాతవెళ్లేటప్పుడు ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు, సభలు పెట్టకూడదు, విజయోత్సవ ఆనందంలో బానసంచా, టపాసులు పేల్చడం చేయకూడదు. రాజకీయ పార్టీల గుర్తులు,కండువాలుపెట్టుకోవడం మొదలైన ఎన్నికల కోడ్ ఉల్లంఘన వంటి చర్యలకు పాల్పడకూడదు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని అందరూపాటించి పోలీసు వారికి సహకరించాలని కోరారు,చట్ట వ్యతిరేకపనులఉల్లంఘనలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామన్నారు

అవకాశం ఇవ్వండి గ్రామ అభివృద్ధి చేద్దాం,,,,,

సర్పంచ్ బరిలో వెంకట్రామిరెడ్డి సతీమణి పద్మావతి,,,,,

నందవరం పల్లె వెలుగు నవంబరు 18 నందవరం మండలంలోని టీ సోమలగూడురు గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్,తెదేపా సీనియర్ నాయకులు వెంకట్రామిరెడ్డి సతీమణి గుండ్రేవుల పద్మావతి బరిలో నిలవనున్నారు. గ్రామంలో వెంకట్రామిరెడ్డి చేసిన సేవలు, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి సహకారంతో నిధులు తెచ్చి సీసీ రోడ్లు,డ్రైనేజీలు ఏర్పాటు చేశారు.అలాగే తాగు, సాగునీటి సౌకర్యాలు కల్పించారు.నిత్యం ప్రజాసమస్యల పరిష్కారం కోసం పరితపించే నేతగా వెంకట్రామిరెడ్డి నిలిచారు.దీంతో గ్రామస్తుల కోరిక మేరకు సర్పంచ్ బరిలో వారి భార్య పద్మావతి ను నిలిపారు.



ముగిసిన నామినేషన్ల పరిశీలన

దొర్నిపాడు నవంబర్ 18 పల్లె వెలుగు న్యూస్ గుండుపాపల నామినేషన్లను పరిశీలిస్తున్న రిటర్నింగ్ అధికారి నామినేషన్ల పరిశీలనకు వచ్చిన గుండుపాపలసర్పంచ్ అభ్యర్థి ముక్క



మల్ల అపర్ణ దొర్నిపాడు మండలంలో సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి 11 గ్రామ పంచాయతీల్లో దాఖలు చేసిన సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్లను రిటర్నింగ్ అధికారులుబుధవారంపరిశీలించారు. మొత్తం 11 సర్పంచి స్థానాలకు 64 మంది, 108 వార్డులకు 230 సభ్యులు నామినేషన్లువేశారు. సర్పంచ్ అభ్యర్థులుగవేసిన 64 మంది నామినేషన్లను ఆర్ లు అంగీకరించారు. అలాగే 230 వార్డుల సభ్యులకు సంబంధించి రెండు వార్డులను ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తిరస్కరించారు. గుండుపాపల గ్రామంలోని 8వ వార్డు బీసీకి రిజర్వుకాగా ఎస్సీ అభ్యర్థి వెంకటేశ్వర్లు నామినేషన్ వేశారు. దీంతో ఆ నామినేషన్ తిరస్కరించారు. అలాగే రామచంద్రాపురంలోని 2వ వార్డులో జనరల్ మహిళకు రిజర్వు కాగా పురుషుడు నామినేషన్ వేయడంతో రిజక్ట్ చేశారు. దీంతో 230 వార్డుల సభ్యులకు గాను 228 వార్డులు అంగీకరించినట్లు ఎంపీడీఓ సావిత్రి తెలిపారు.

క్రీడలు ఏకాగ్రతను పెంచుతాయి.



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో తరచూ క్రీడలలో ాల్గొనే విద్యార్థుల ఏకాగ్రతను మరింతగా పెంచుకుంటారని ఈ కిడ్స్ విభాగం కో ఆర్డినేటర్ అరుణ తెలిపారు. స్కూల్ క్లస్టర్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రిన్సిపల్ మహమ్మద్ అల్తాఫ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మాధవ నగర్ లోని నారాయణ పాఠశాలలో నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు జరిగాయి. ముందుగా అతిథుల చేతుల మీదుగా క్రీడా జ్యోతిని వెలిగించిన అనంతరం విద్యార్థుల గౌరవ వందనంతో పోటీలను ప్రారంభించారు. క్రీడా వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కో ఆర్డినేటర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పోటి ప్రపంచంలో నారాయణ యాజమాన్యం చదువు, క్రీడలకు సమాన ప్రాముఖ్యత ఇస్తుందన్నారు. పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు మెమెంటో, ధ్రువపత్రాలు అతిథుల చేతులు మీదుగా అందజేశారు. కార్యక్రమంలో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ స్వప్న, టీచర్ పాల్గొన్నారు.

రాయలసీమ 98 వ ఆత్మగౌరవదినోత్సవం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రాయలసీమ నామకరణ దినోత్సవం సందర్భంగా రాయలసీమ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి నామకరణ దినోత్సవాన్ని బుధవారం విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాయలసీమ ఉద్యమ యువ నాయకులు



సీమ కృష్ణ రాథోడ్ మాట్లాడుతూ 1928 నవంబరు 17,18 తేదీలన నంద్యాల పట్టణంలో "ఆంధ్రమహాసభ" సభలు జరిగాయని ,ఈ రెండు రోజుల సభలలొ 17 న ఆంధ్రరాష్ట్రీయసభ , ఆంధ్రమహాజనసభ, ఆంధ్ర సర్వపక్ష సమావేశసభలు జరిగాయన్నారు.18 న ఉదయం "ప్రథమ దత్తమండల సమావేశం" ప్రారంభమయిందని ఈ సభకు కె. శరభారెడ్డి సభ ఆహ్వాన సంఘం అధ్యక్షుడు కాగా,కడప కోటిరెడ్డి అధ్యక్షతన కొనసాగిందన్నారు.ఈ సభలో అనేక రాయలసీమ సమస్యలు చర్చకు వచ్చాయని ఇదే సందర్భంలో చిలుకూరి నారాయణరావు (అనంతపురం కాలేజి అధ్యాపకులు,(శ్రీకాకులం వాసి) ఈ ప్రాంతానికి దత్తమండలం బదులు "రాయలసీమ" అని ఉంటే బాగుంటాదని ప్రతిపాదించాడన్నారు.ఈ ప్రాంత ఆత్మగౌరవానికీ ప్రతీకగా రాయలసీమ పేరును సీమవాసులందరు ఏకగ్రీవంగా ఆమోదించారు.ఈ పేరునే పప్పూరు రామచార్యులతో పాటు,మిగతా సీమ నాయకులు వ్యాప్తి లోకి తీసుకొచ్చారు.దత్తమండలం నుండి రాయసీమ గా మారిన ఆ దినాన్ని "రాయలసీమ ఆత్మగౌరవదినం"గా బావిద్దామని తెలియజేశారు న్నారు.ఈ కార్యక్రమంలో గణేష్ మహేష్,సన్ని, మహిధర్, మహేష్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

తెదేపాలో చేరిన ఇరగంపల్లె వాసులు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కొత్తచెరువు మండలంలోని ఇరగంపల్లె గ్రామానికి చెందిన 15 కుటుంబాలు బుధవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి.



ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. పార్టీలో చేరిన వారికి నేతలు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు పార్టీలోకి వస్తున్నారని పేర్కొన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ పరిశీలకులు, ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి కమ్మరి పార్వతమ్మతో పాటు స్థానిక తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నందవరం సర్పంచ్ గా ఈడిగ తేజేశ్వరి నామినేషన్

బనగానపల్లె ,నవంబర్ 18 పల్లె వెలుగు బనగానపల్లె మండలం నందవరం గ్రామ



పంచాయతీ సర్పంచ్ గా బీసీ సామాజిక వర్గానికి చెందిన ఈడిగ తేజేశ్వరి నామినేషన్ వేశారు బుధవారం మండలంలోని నందవరం గ్రామ సచివాలయం లో ఈడిగ తేజేశ్వరి నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుందరయ్య కు అందజేశారు.ఈడిగ సామాజిక వర్గానికి చెందిన చంద్రశేఖర్ గౌడ్ కుటుంబం 40 సంవత్సరాల నుండి కాటసాని కుటుంబానికి వీర విధేయులుగా పనిచేస్తున్నారు .నందవరం గ్రామ సర్పంచ్ గా బీసీ గౌడ్ సామాజిక వర్గం నుండి యువనాయకురాలు విద్యాధికురాలు ఈడిగ తెజేశ్వరి నామినేషన్ వేశారు . తనను గ్రామ పంచాయితీ ఎన్నికల్లో గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సహకారంతో పోటీ చేస్తున్నానని తనను సర్పంచ్ గా గెలిపిస్తే కాటసాని కుటుంబ సహకారంతో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని తెలిపారు. తెజేశ్వరి భర్త ఈడిగ చంద్రశేఖర్ గౌడ్ ఇటీవల జరిగిన నందవరం ఎంపీటీసీ 1, ఏకగ్రీవంగా ఎన్నకయ్యారు.

గ్రంథాలయాలు విజ్ఞాన బండారాలు

బనగానపల్లె ,నవంబర్18, పల్లెవెలుగు గ్రంథాలయాలు విజ్ఞాన బండారాలు అని



గ్రంథాలయ అధికారి మధు శేఖర్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని తెలుగు పేట ప్రాథమిక పాఠశాలలో 59వ జాతీయ గ్రంథాల వారోత్సవాల సందర్భంగా 5వ రోజు విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ గ్రంథాలయంలో విద్యార్థులకు ఉపయోగపడే ఎన్నో పుస్తకాలు ఉన్నాయని తెలిపారు గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది అరుణ గీతామని, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు చీ. ప్రతాప్ , ఉపాధ్యాయులు నాగరాజు, శ్రీదేవి, పుష్పలత, విద్యార్థులు పాల్గొన్నారు

పంచాయతీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యం- మంత్రి బీసీ

బనగానపల్లె, నవంబర్ 18, పల్లెవెలుగు గ్రామ





పంచాయతీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పిలుపునిచ్చారు .బుధవారం మండలంలోని కాపులపల్లె ఫాంహౌస్‌లో బనగానపల్లె, అవుకు పట్టణ ఎన్డీఏ కూటమి నాయకులతో పంచాయతీ ఎన్నికలపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమరానికి కూటమి శ్రేణులంతా సమాయత్తమై, గ్రామస్థాయి నుంచి పటిష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలన్నారు. పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రతి గ్రామంలోనూ ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం ఎన్నికల్లో కీలకమని, వ్యక్తిగత విభేదాలకు తావులేకుండా కూటమి అభ్యర్థుల విజయమే ధ్యేయంగా పనిచేయాలన్నారు.గ్రామాల వారీగా రాజకీయ పరిస్థితులను సమీక్షించుకుంటూ, ప్రజలతో నిరంతరం మమేకమై కూటమి అభ్యర్థులకు మద్దతు కూడగట్టేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త తమకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఎన్నికల వ్యూహాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని సూచించారు.
మునిసిపల్, పరిషత్ ఎన్నికల్లో అనుసరించిన సమన్వయ స్ఫూర్తితోనే పంచాయతీ ఎన్నికల్లోనూ కూటమి శ్రేణులంతా ఐక్యంగా పనిచేయాలన్నారు. గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు నాయకులు, కార్యకర్తలు ఒకే లక్ష్యంతో ముందుకు సాగి, పంచాయతీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, జడ్పిటిసి సభ్యులు షేక్ బురానుద్దీన్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాసింబాబు, భానుముక్కల సహకార సంఘం అధ్యక్షులు అత్తార్ అబ్దుల్ కలాం, నాయకులు రాయలసీమ సలాం, అల్తాఫ్ హుస్సేన్, సంగు శ్రీనివాసరెడ్డి ,అత్తార్ అను, రహీం నాయక్ ,ఉప్పలపాడు ఖాన్, అవుకు నాయకులు వెంకటరమణ నాయక్, మద్దిలేటి గౌడ్, దంతెల రమణ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

బనగానపల్లె, నవంబర్ 19, పల్లెవెలుగు విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని





న్యాయవాదులు తులసి ఈశ్వరమ్మ, రఘు రామిరెడ్డి, ఆజాం హుస్సేన్, రేణుక లు పేర్కొన్నారు బుధవారం పట్టణంలోని ప్రియదర్శిని ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో విద్యార్థుల్లో చట్టాలు, న్యాయ వ్యవస్థ, బాలల హక్కులపై అవగాహన కల్పించేందుకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.సివిల్, క్రిమినల్ కేసులు, బాల్యవివాహాల నిషేధం, బాలల హక్కులు, పోక్సో చట్టం, కౌన్సెలింగ్ ప్రాముఖ్యత వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.చట్టం ముందు అందరూ సమానమేనాని, ప్రతి విద్యార్థి తనను తాను తెలుసుకుంటూ, తల్లిదండ్రులను, పాఠశాల ఉపాధ్యాయులను, పెద్దలను గౌరవించాలన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండే మానవతా విలువలు కలిగి ఉండాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను గుర్తుంచుకొని క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు కలిగి ఉంటుందని ఇష్టపడి చదివితే విజయం సాధించవచ్చు అన్నారు. న్యాయ విజ్ఞాన సదస్సులు విద్యార్థులను చట్టాల పట్ల అవగాహన కలిగించి, బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దేందుకు దోహదపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం. కెసర్లింగ్,ప్రిన్సిపాల్ డి. సబీరాబీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్ల రద్దుకై చలో ఢిల్లీని జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై. ఎల్లయ్య

బేతంచెర్ల పల్లెవెలుగు ప్రతినిధి నవంబర్ 18: కార్మికులను కట్టు బానిసలుగా మార్చే నాలుగు



లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిసెంబర్ 1వ తేదీన తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని సంఘటిత, అసంఘటిత, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై. ఎల్లయ్య అన్నారు.
బుధవారం నాడు సిఐటియు పట్టణ ఉపాధ్యక్షులు బి. రామాంజనేయులు ఆధ్వర్యంలో గోడపత్రికలను విడుదల చేశారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాసే విధంగా దశాబ్దాల కాలంగా పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి కేవలం 4 లేబర్ కోడ్లుగా మార్చడం చాలా దుర్మార్గమని అన్నారు.
స్కీం వర్కర్లుగా ప్రజలకు, సమాజానికి నిరంతరం సేవలందిస్తున్న అంగన్వాడి, ఆశ, మిడ్ డే మీల్స్, జాతీయ ఆరోగ్య మిషన్ తదితర రంగాలలో పనిచేసే కార్మికులను కార్మికులుగా గుర్తించకపోగా కనీస వేతనం అమలు చేయకుండా, సంక్షేమ పథకాలు వర్తింపజేయకపోవడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు.కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ రంగాలలో పనిచేస్తున్న హమాలీ, ఆటో, లారీ, గిగ్ వర్కర్లు వంటి వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కనీస వేతనంతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి ప్రభుత్వ రంగాలలో ఖాళీగా ఉన్న పోస్టులలో కార్మిక రంగాలలో పనిచేసే అర్హత గల వారికి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కులను కాపాడుకోవడానికి ప్రతి రంగంలో పనిచేసే సంఘటిత, అసంఘటిత కార్మిక రంగాల్లో పనిచేసే ప్రతి కార్మికుడు చైతన్యవంతులై అధిక సంఖ్యలో తరలివచ్చి ఢిల్లీని ముట్టడించే కార్యక్రమంలో పాల్గొని ఢిల్లీని స్పందింపజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జె. శ్రీనివాసులు, రామకృష్ణ, డి. రాజు, శంకరాపురం నారాయణ, జలంధర్, ఇనూస్ భాష, బాలకృష్ణ, మద్దిలేటి, కిట్టు, నారాయణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇస్తేమాకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: గౌరు దంపతులు

పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, గౌరు జనార్దన్ రెడ్డిలను కలిసిన నంద్యాల జిల్లా ఆవాజ్ కమిటీ సభ్యులు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో డిసెంబర్ 17, 18 సారించాలని పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే,



తేదీలలో పాణ్యం శాంతిరాం ఆసుపత్రి సమీపంలో జరగనున్న ఇస్తేమా కార్యక్రమానికి హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మౌలిక సదుపాయాల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి తెదేపా నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి, సీనియర్ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి నిర్వాహకులకు సూచించారు.
బుధవారం మాధవి నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నంద్యాల జిల్లా ఆవాజ్ కమిటీ ప్రతినిధులు గౌరు దంపతులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇస్తేమా కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వానించడంతో పాటు, అక్కడ కల్పించాల్సిన పలు మౌలిక సదుపాయాల ఏర్పాట్లకు సహకరించాలని కమిటీ సభ్యులు వారిని కోరారు.
దీనిపై గౌరు దంపతులు స్పందిస్తూ, భక్తిశ్రద్ధలతో ఇస్తేమాకు తరలివచ్చే భక్తుల కోసం ఆరోగ్య సేవలు, పార్కింగ్ సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్వహణ, నడిచే మార్గాలు, పరిశుభ్రత, భద్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి ఎటువంటి లోటుపాట్లు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు దిశానిర్దేశం చేశారు. ఆవాజ్ కమిటీ సభ్యుల సేవాభావం ప్రశంసనీయమని వారు పేర్కొన్నారు.

మహానంది మండలంలో 25 నామినేషన్లు





మహానంది, పల్లె వెలుగు మహానంది మండలంలోని రెండవ విడత 13 గ్రామ పంచాయతీలకు వార్డు సభ్యులకు మొదటి రోజు సర్పంచ్ ఐదు ,ఇరవై వార్డు సభ్యులకు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎంపీడీవో మహమ్మద్ దౌల తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడారు..గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి రోజు మసీదుపురం, బొల్లవరం గ్రామాల సర్పంచ్ అభ్యర్థులుగా ఐదు మంది , వార్డు సభ్యులుగా 20



నామినేషన్లు దాఖలు చేశారన్నారు. సీతారామపురం తమ్మడపల్లె, నామినేషన్ కేంద్రాల్లో నామినేషన్ పత్రాలు అందజేశారని తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. సీతారామపురం, గాజులపల్లె నామినేషన్ కేంద్రాలలను ఎస్ఐ ఎల్.శివాంజల్ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

వక్తృత్వ ప్రతిభకు వేదికగా బాల అకాడమీ.

ఈనాడు ప్రతిభ పోటీల్లో విద్యార్థుల విజయకేతనం.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల



పట్టణంలోని స్థానిక బాల అకాడమీ పాఠశాలలో ఈనాడు సంస్థ ఆధ్వర్యంలో ఈనాడు ప్రతిభ పోటీల్లో భాగంగా విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ వాక్చాతుర్యాన్ని, ఆలోచనా శక్తిని, ప్రసంగ నైపుణ్యాన్ని అద్భుతంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా బాల అకాడమీ రవీంద్ర హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు తమ ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు సాధించారు. పోటీలో రిషిత శ్రీ ప్రథమ స్థానం, వర్షిత రెడ్డి ద్వితీయ స్థానం, ముస్తబ్ షీర తృతీయ స్థానం సాధించి విజయాన్ని అందుకున్నారు. విద్యార్థులు వేదికపై ఆత్మవిశ్వాసంతో, స్పష్టమైన ఉచ్చారణతో, ఆకట్టుకునే భావవ్యక్తీకరణతో చేసిన ప్రసంగాలు అందరినీ ఆకట్టుకున్నాయి. వక్తృత్వ పోటీలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, విషయ పరిజ్ఞానం, భావవ్యక్తీకరణ నైపుణ్యాలను పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడతాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. విజేతలుగా నిలిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.

రాప్తాడు కేసు నిందితుడికి కర్నూలు జీజీహెచ్‌లో చికిత్స.. డిశ్చార్జ్

ఆరోగ్యం నిలకడగా ఉండటంతో ఆసుపత్రి నుంచి పంపిన వైద్యులు
వివరాలు వెల్లడించిన సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన బాలిక హత్య కేసుకు సంబంధించి చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల (జీజీహెచ్)లో చేరిన నిందితుడు కోలుకోవడంతో బుధవారం డిశ్చార్జ్ చేసినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్, అడిషనల్ డీఎంఈ డాక్టర్ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.



ఈ నెల 13వ తేదీ రాత్రి 11:51 గంటలకు నిందితుడిని చికిత్స కోసం కర్నూలు జీజీహెచ్‌కు తీసుకువచ్చారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో అతడి రెండు కాళ్లకు తీవ్ర గాయాలవడంతో పాటు కుడి కాలును మోకాలి పైభాగం వరకు తొలగించిన ఇబ్బందులు తలెత్తాయి. వైద్య పరీక్షల్లో ఊపిరితిత్తుల్లో రక్తం గడ్డకట్టే సమస్య (అక్యూట్ పల్మనరీ థ్రోంబోఎంబాలిజం) ఉన్నట్లు నిర్ధారణ కావడంతో కార్డియాలజీ విభాగానికి తరలించి ప్రత్యేక చికిత్స అందించారు.కార్డియాలజీ వైద్య బృందం అవసరమైన పరీక్షలు నిర్వహించి, యాంటీకోగ్యులేషన్ చికిత్సతో పాటు ఇతర వైద్య సేవలు అందిస్తూ ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించింది. చికిత్సకు స్పందించి ఆరోగ్యం నిలకడగా మారడంతో బుధవారం (నవంబర్ 18) వైద్యుల సూచనల మేరకు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు.డిశ్చార్జ్ సమయంలో మూడు నెలల పాటు వైద్యులు సూచించిన మందులను క్రమం తప్పకుండా వాడాలని, తదుపరి వైద్య పరీక్షల కోసం అనంతపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాల కార్డియాలజీ విభాగంలో ఫాలోఅప్‌కు హాజరుకావాలని సూచించినట్లు సూపరింటెండెంట్ పేర్కొన్నారు.

నంద్యాలలో డిసెంబర్ 17, 18 తేదీల్లో దీని ఇజ్తెమా ఏర్పాట్లను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యేశిల్పా రవి రెడ్డి , ఎమ్మెల్సీ ఇషాక్ భాషా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.నంద్యాల పట్టణంలోని శాంతిరామ్ ఆసుపత్రి సమీపంలో



ఉన్న సున్నీ మసీదు ఆవరణలో డిసెంబర్ 17, 18 తేదీల్లో నిర్వహించనున్న దీని ఇజ్తెమా కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ భాషా పరిశీలించారు.

ఈ సందర్భంగా ఇజ్తెమాకు విచ్చేసే సోదరులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లను సమర్థవంతంగా పూర్తి చేయాలని నిర్వాహకులతో చర్చించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో వైసీపీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు డాల్ మిల్ అమీర్, గన్ని కరీం, సలాముల్లా, జాకీర్ హుస్సేన్, యూనస్, సోహెల్ రానా, మునయ్య, మాజీ కౌన్సిలర్లు ఆరిఫ్ నాయక్, కలాం, తబ్రేజ్, మజీద్, సాదిక్ బాషా, సమ్మద్ మరియు , ముస్లిం సంఘాల నాయకులు పాల్గొన్నారు.



ప్రత్యర్థి పై సమ్మోహనాస్త్రం వదిలిన వైసిపి



బనగానపల్లె, నవంబర్ 18,పల్లెవెలుగు కోవెలకుంట్ల మండలం కంపమల్ల లో మంచికి మారుపేరుగా మానవసేవే మాధవసేవగా ప్రజలకు విశేష సేవలు అందిస్తూ గ్రామంలో ప్రజాదరణ పొందిన నాయకురాలు ఎవరైనా ఉన్నారు అని అంటే అది ఒక పాతకుంట గారు మాత్రమే అని కంపమల్ల పంచాయతీ గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. మండల కేంద్రంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకునిగా ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవునిగా మానవతా దృక్పథంతో సాటి మనిషికి సేవలు అందించే గుణం కలిగిన సోముల లోకేశ్వరరెడ్డి సతీమణి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల బరిలో నిలచి ఉన్నారు అని గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తెలియజేశారు. పాతకుంట వనజారెడ్డి సర్పంచ్ బరిలో నిలచడం పంచాయతీ గ్రామ ప్రజల అదృష్టమని హర్షం వ్యక్తం చేస్తున్నారు. వనజారెడ్డి భర్త వైసీపి నాయకులు బావ సర్పంచ్ గా మామ వెంకటరామిరెడ్డి వైసీపి సీనియర్ నాయకుడుగా సోముల కుటుంబానికి 15 సంవత్సరాలకు పైగా రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుండి పాతకుంటవనజారెడ్డి ని రంగంలోకి దింపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార జాతర కొనసాగుతుందని అన్నారు.
గ్రామ అభివృద్ధే లక్ష్యంగా, ప్రజా సేవే ధ్యేయంగా బరిలోకి దిగుతున్న వనజారెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపించి అభివృద్ధి సంక్షేమానికి నాంది పలకాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు సూచించారు.

మత్తుకు బానిసైతే నీ జీవితం అంధకారం

బనగానపల్లె, నవంబర్ 18, పల్లెవెలుగు మత్తు పదార్థాలకు బానిసలు అయితే జీవితం



అంధకారం అవుతుందని శ్రీ జే కే ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జేఎస్ఎస్ బ్రహ్మానంద ఆచారి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో శ్రీ జెకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జె ఎస్ ఎస్ బ్రహ్మానంద చారి ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి, ధూమపానం మద్యపానం వ్యతిరేకంగా ప్రతిజ్ఞ పోస్టర్లను ఆవిష్కరించారు. మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో బ్రహ్మానంద ఆచారి మాట్లాడుతూ మత్తుకు బానిస అయితే నీ జీవితం అంధకారమని, డ్రస్సు ,గంజాయి ,ధూమపానం, మద్యపానం, పొగాకు ఉత్పత్తులు మనం డబ్బులు ఇచ్చి అనారోగ్యం కొని తెచ్చుకోవడమే అన్నారు. చాలామంది యువత వీటిని బానిస కావడం బాధాకరమన్నారు. ప్రతి సంవత్సరం వీటి వల్ల 50 లక్షల మంది చనిపోవడం బాధాకరమని, వీటిని తీసుకొని అనేకమంది అప్పులు పాలు కావడమే కాకుండా ఆస్తులు అమ్ముకోవడం జరుగుతుందన్నారు. ప్రతి సిగరేట్ గుండెకు ఒక బుల్లెట్ లాంటిదని ,ప్రతి మద్యం బాటిల్ క్యాన్సర్ రావడానికి ఆస్కారం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మునిస్వామి రెడ్డి, అధ్యాపకులు మద్దిలేటి రెడ్డి, చైతన్య ,పవన్ కుమార్, శేషమ్మ ,లలితమ్మ , విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్త మృతికి ప్రగాఢ సంతాపం తెలిపిన

-నంద్యాలజిల్లా బిజెపి అధ్యక్షుడు అభిరుచిమధు ,
-సీనియర్ టిడిపి నాయకుడు కాకర్ల రమేష్ చౌదరి

దొర్నిపాడు నవంబర్ 18 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని ఇందిరానగర్



కాలనీకి చెందిన టిడిపి కార్యకర్త సుంకి రెడ్డితమ్ముడు, టిడిపి కార్యకర్త అయిన చలపతి రెడ్డి మృతికి జిల్లా బిజెపి అధ్యక్షుడుఅభి రుచిమధు, సీనియర్ టిడిపి నాయకుడు కాకర్ల రమేష్ చౌదరి లుమృతుడిమృతదేహంపై పూలమాలవేసిప్రగాఢ సంతాపాన్ని ,ఆయన కుటుంబ సభ్యులకుసానుభూతిని తెలియజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోదరులతో సమానం అన్నారు, అలాంటి నమ్మకమైనకార్యకర్తను కోల్పోవడం చాలా బాధాకరంగా ఉందన్నారు, మా కుటుంబంలో సుంకిరెడ్డి ఆయన తమ్ముడు చలపతి రెడ్డిలు సన్నితంగ మా కుటుంబ సభ్యుల వలె ఉండేవారున్నారు ,అలాంటి వ్యక్తి అకాల మరణం పొందడం చాలా విచారంగఉందన్నారు, చలపతి కుటుంబానికి మా యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అన్నారు ఈ కార్యక్రమంలో కాకనూరు శ్రీనివాస్ రెడ్డి , టిడిపినాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

బనగానపల్లె మండలం లో మొదటి రోజు ఐదు నామినేషన్లు



బనగానపల్లె, నవంబర్ 19, పల్లెవెలుగు బనగానపల్లె మండలం లో మొదటి రోజు సర్పంచ్ స్థానానికి ఐదు మంది నామినేషన్లు వేసినట్లు మండల ఎన్నికల అధికారి ,ఎంపీడీవో నాగరాజు తెలిపారు బుధవారం బనగానపల్లె మండలం లో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. నందవరం సర్పంచ్ స్థానానికి ఈడిగ తేజేశ్వరి , టంగుటూరు, చెరువు పల్లె సర్పంచ్ స్థానాలకు ఒక్కొక్కరు సర్పంచి స్థానానికి ఇద్దరూ నామినేషన్లు వేసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. బనగానపల్లెలో 9 వార్డులకు 9 మంది ,టంగుటూరులో వార్డులకు ముగ్గురు నామినేషన్ వేసినట్లు ఆయన తెలిపారు

రూపాయ బిల్లల చిల్లరతో నామినేషన్



బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 18: నోట్లు అయినా.. చిల్లర నాణేలు అయినా.. డబ్బు డబ్బే కదా! అన్నట్లు బండి ఆత్మకూరులో గ్రామపంచాయతీకి సంబంధించి ఓ యువకుడు 1500 రూపాయ బిళ్ళల చిల్లర నాణేలతో ధరావత్తుకు సంబంధించి డిపాజిట్ చెల్లించాడు. బుధవారం గ్రామపంచాయతీకి సంబంధించి సర్పంచి పదవికి నామినేషన్ వేసేందుకు గాను ఇలియాస్ అనే యువకుడు రూపాయి బిళ్ళల చిల్లరతో సచివాలయానికి చేరుకున్నాడు. నామినేషన్ వేసే ముందు డిపాజిట్ కు సంబంధించి 1500 రూపాయల చిల్లరను డిపాజిట్ కింద చెల్లించాడు. దీంతో రూపాయి బిళ్ళలను లెక్కబెట్టుకునేందుకు సచివాలయ సిబ్బందికి ఆటవిడుపుగా మారింది. చిల్లర లెక్కపెట్టిన అనంతరం 1500 రూపాయలు ఉన్నాయని సరిచూసుకొని, నామినేషన్ పత్రాన్ని స్వీకరించారు. ఇందుకు సంబంధించిన చిల్లర డిపాజిట్ ను పంచాయతీ డెవలప్మెంట్ అధికారి రాజశేఖర్ ప్రదర్శించారు.

నేషనల్ వాటర్ అవార్డ్స్ పరిశీలకులు - బేతంచెర్ల, డోన్ మండలాల పర్యటన

బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి నవంబర్ 18 :- నేషనల్ వాటర్ అవార్డ్స్ లో భాగంగా





కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన పరిశీలకుల బృందం బేతంచెర్ల, డోన్ మండలాల్లో పర్యటించింది. సంబంధిత సెంట్రల్ టీం అధికారులు నంద్యాల జిల్లా కలెక్టర్ ను కలిసి, తదుపరి బుగ్గానిపల్లి తండా వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను సందర్శించారు మరియు మైక్రో ఇరిగేషన్ ఎక్విప్మెంట్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అలాగే ఆర్.ఎస్.రంగాపురం గ్రామంలో ఎ దీ +-=ూవీ-+ కార్యక్రమంలో భాగంగా హార్టికల్చర్ రైతులతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్. రాం ప్రసాద్ జుజు, నాగార్జున, సూర్యనారాయణ,్రాణ డ్వామా మండల పరిషత్ అభివృద్ధి అధికారి, బేతంచెర్ల ూూూా, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు వాటర్ గ్రిడ్ ణజు మరియు ూూజు,్రాణ మైక్రో ఇరిగేషన్ మరియు ూూజు మైక్రో ఇరిగేషన్ తదితరులు పాల్గొన్నారు.


మహానందిలో వసతి గదుల నిర్మాణానికి విరాళం

మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం నూతనంగా



నిర్మిస్తున్న నందీశ్వర సదనంలో ఒక డీలక్స్ గది నిర్మాణానికి భక్తులు విరాళం అందజేసినట్లు ఈవో నల్ల కాలువ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.బుధవారం ఆయన మాట్లాడుతూ..హైదరాబాద్ దిల్ సుఖ్ నగర్ చెందిన వెంకటరంగం రామసుబ్బమ్మ కుటుంబ సభ్యులు రూ. 10 లక్షలు ఇవ్వడానికి ముందుకు వచ్చారన్నారు. మొదటి విడతగా రూ. 1 లక్ష అందజేశారన్నారు.దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి, స్వామివార్ల దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.

సర్పంచ్ పదవులకు వార్డ్ మెంబర్ల నామినేషన్లు ప్రారంభం



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక గడివేముల మండలంలో సర్పంచ్ వార్డ్ మెంబర్స్ పదవులకు సంబంధించి పలువురు అభ్యర్థులు బుధవారం తమనామినేషన్లను ఎన్నికల అధికారులకు సమర్పించారు. సర్పంచ్ పదవులకు 8ఎనిమిది నామినేషన్లు వార్డ్ మెంబర్స్ కు 52 మంది చొప్పున పదవులకు నామినేషన్లను ఎన్నికల అధికారులకు సమర్పించారని గడివేముల ఎంపీడీవో వాసుదేవ గుప్తా తెలిపారు. అభ్యర్థులు తమ నామినేషన్లు వేసేందుకు ముహూర్త బలం బుధవారం నాడు సరిగా లేకపోవడంతో చాలామంది అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు ముందుకు రాలేదు. గురువారం నామినేషన్ల ప్రక్రియ జోరు అందుకునే అవకాశం ఉంది. చాలా గ్రామాలలో ఇప్పటికే అభ్యర్థుల ఎంపిక విషయంలో ఇరు పార్టీలకు చెందిన నాయకులు తల మునకలు అవుతూ చివరకు తమతమ అభ్యర్థుల ఎంపిక కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద గడివేముల ఎస్సై నాగార్జున రెడ్డి భారీ బందోబస్తు పోలీసు బలగాలను ఏర్పాటు చేయడం జరిగింది.

ఘనంగా రాయలసీమ ఆత్మగౌరవ దినోత్సవం.

-శ్రీబాగ్ ఒడంబడిక స్ఫూర్తితో రాయలసీమకు న్యాయం చేయాలి.
-రాయలసీమ సాగునీటి సాధన సమితి డిమాండ్.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో రాయలసీమ



నామకరణ దినమైన నవంబర్ 18న 'రాయలసీమ ఆత్మగౌరవ దినోత్సవాన్ని' బుధవారం నంద్యాలలోని సమితి ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సమితి ఉపాధ్యక్షులు వై.ఎన్. రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సమితి నాయకులు, సభ్యులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొని మిఠాయిలు పంచి వేడుకలు నిర్వహించారు.

రాయలసీమ నామకరణం -- చారిత్రక నేపథ్యం

1928 నవంబర్ 17, 18 తేదీలలో నంద్యాలలో జరిగిన ఆంధ్ర మహాసభలో భాగంగా నవంబర్ 18న ప్రథమ దత్తమండలాల సభ నిర్వహించారు. ఈ సభలో దత్తమండలాల ఆర్థిక పరిస్థితులు, సాగునీటి వసతులు, పెండింగ్ ప్రాజెక్టులు, విద్యారంగ అభివృద్ధి తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.

అప్పటివరకు 'సీడెడ్ జిల్లాలు', 'దత్తమండలాలు'గా పిలువబడుతున్న ఈ ప్రాంతానికి ఆ పేర్లు పరాయి పాలకుల ఆధిపత్యానికి, దాస్యానికి ప్రతీకలుగా ఉన్నాయని, ప్రాంతీయ ఆత్మగౌరవాన్ని, ప్రత్యేక వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే మరో పేరు ఉండాలని సభలో అభిప్రాయం వ్యక్తమైంది. ఈ సందర్భంగా ఉత్తరాంధ్రకు చెందిన ప్రముఖ విద్యావేత్త చిలుకూరి నారాయణరావు గారు 'దత్తమండలాలు' అనే పేరుకు బదులుగా 'రాయలసీమ' అనే పేరు సముచితంగా ఉంటుందని ప్రతిపాదించగా, సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఆ తరువాత రాయలసీమ పేరును ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో పప్పూరు రామాచార్యులు, చిలుకూరి నారాయణరావు, గాడిచర్ల హరిసర్వోత్తమరావు తదితర ప్రముఖులు విశేష కృషి చేశారు. ముఖ్యంగా పప్పూరు రామాచార్యులు తమ 'సాధన' పత్రిక ఉపశీర్షికను 'వాయిస్ ఆఫ్ ద డిస్ట్రిక్ట్' నుంచి 'వాయిస్ ఆఫ్ రాయలసీమ'గా మార్చి ఈ పేరుకు విస్తృత ప్రచారం కల్పించారు.

పేరు మారింది... కానీ సీమ బతుకులు మారలేదు!

ఈ సందర్భంగా సమితి నాయకులు మాట్లాడుతూ... 1928 నవంబర్ 18న ఇదే నంద్యాల గడ్డపై 'సీడెడ్ జిల్లాలు' అనే దాస్యపు ముద్రను చెరిపివేసి, మన చరిత్ర, సంస్కృతి, వారసత్వానికి ప్రతీకగా 'రాయలసీమ' పేరును ప్రకటించుకోవడం కేవలం నామకరణం కాదని, అది ప్రాంతీయ ఆత్మగౌరవానికి నాంది పలికిన చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. ఆనాటి నాయకుల పోరాట స్ఫూర్తి నేటి తరానికి దిక్సూచి కావాలని అన్నారు.

అయితే 98 సంవత్సరాలు గడిచినా ఆనాటి ఆత్మగౌరవ పోరాట స్ఫూర్తికి అనుగుణంగా రాయలసీమ అభివృద్ధి చెందకపోవడం తీవ్ర ఆవేదన కలిగిస్తోందన్నారు.

ఒకవైపు ఎండిపోతున్న పొలాలు, తాగునీటి కోసం అల్లాడుతున్న ప్రజలు, మరోవైపు ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్న కుటుంబాలు, ఏళ్ల తరబడి అసంపూర్తిగా మిగిలిన సాగునీటి ప్రాజెక్టులు, అప్పుల భారంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న రైతులు... ఇవన్నీ ప్రకృతి సృష్టించిన సమస్యలు మాత్రమే కావని, పాలక వ్యవస్థల నిర్లక్ష్యం, ప్రణాళికా లోపాల ఫలితమని విమర్శించారు. విద్య, వైద్యం, పరిశ్రమలు, ఉపాధి రంగాల్లోనూ రాయలసీమ తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

శ్రీబాగ్ ఒడంబడిక నుంచి విభజన హామీల వరకు... అన్నీ కాగితాలకే పరిమితం!

శ్రీబాగ్ ఒడంబడికలో రాయలసీమకు ఇచ్చిన హామీల నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునరేకీకరణ చట్టం ప్రకటించిన అభివృద్ధి హామీల వరకు ఏవీ సమర్థవంతంగా అమలు కాలేదని వక్తలు విమర్శించారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన వారే అత్యధికంగా ముఖ్యమంత్రులుగా పనిచేసినప్పటికీ, ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధిపై తగినంత దృష్టి సారించకపోవడం దురదృష్టకరమన్నారు.

అదేవిధంగా శ్రీబాగ్ ఒడంబడికలో కుదిరిన పరస్పర అంగీకారాలను గౌరవించి అమలు చేయడంలో కోస్తాంధ్ర నాయకత్వం చిత్తశుద్ధి ప్రదర్శించాల్సిన బాధ్యత ఉందన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి పేరుతో అమరావతికి మాత్రమే ప్రాధాన్యతనిస్తూ, రాయలసీమలో ఏర్పాటు చేయాల్సిన సంస్థలు, అభివృద్ధి కార్యక్రమాలను విస్మరించడం, ఇప్పటికే ఉన్న సంస్థలను తరలించే ప్రయత్నాలు చేయడం, సాగునీటి ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులో నిర్లక్ష్యం వహించడం ప్రాంతీయ అసమానతలను మరింత పెంచుతాయని హెచ్చరించారు.

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధికి కట్టుబడి ఉండాల్సిన పాలకులు ఒక ప్రాంతానికే అభివృద్ధిని పరిమితం చేయడం సమంజసం కాదన్నారు. కేవలం ప్రకటనలు, హామీలతో ప్రజలను మభ్యపెడుతూ మరో వందేళ్లు గడిపే పరిస్థితి రాకూడదని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు రాయలసీమ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, చిత్తశుద్ధితో అమలు చేయాలని డిమాండ్ చేశారు.

2028 రాయలసీమ ఆత్మగౌరవ శతాబ్ది ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి!

1928లో రాయలసీమ నామకరణంతో ప్రారంభమైన ఆత్మగౌరవ ప్రస్థానానికి 2028లో వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా, ఆ చారిత్రక ఘట్టాన్ని ప్రభుత్వం అధికారికంగా గుర్తించి శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని వక్తలు డిమాండ్ చేశారు.

అయితే శతాబ్ది ఉత్సవాలు కేవలం వేడుకలు, ప్రసంగాలు, ప్రకటనలకే పరిమితం కాకూడదని, 2028 నాటికి రాయలసీమ సమగ్ర అభివృద్ధికి నిర్దిష్ట లక్ష్యాలు, కాలపరిమితితో కూడిన కార్యాచరణను ప్రభుత్వం రూపొందించి అమలు చేయాలని స్పష్టం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, తాగునీటి భద్రత, విద్య, వైద్యం, పరిశ్రమలు, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ రాయలసీమకు న్యాయం చేసినప్పుడే ఆత్మగౌరవ శతాబ్ది ఉత్సవాలకు నిజమైన సార్థకత చేకూరుతుందని పేర్కొన్నారు.

రాయలసీమకు దక్కాల్సిన న్యాయమైన వాటాలు, హక్కులు, అభివృద్ధి అవకాశాలను సాధించుకునే వరకు సమితి ప్రజా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఈ సందర్భంగా ఉద్ఘాటించారు.

ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రారెడ్డి, విశ్రాంత ఆంధ్రా బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శివనాగిరెడ్డి, చెరుకూరి వెంకటేశ్వర నాయుడు, డాక్టర్ నారపురెడ్డి, మున్సిపల్ కార్మిక సంక్షేమ సంఘం నాయకులు షణ్ముఖరావు, ప్రొఫెసర్ శివరామిరెడ్డి, కొమ్మా శ్రీహరి, నేపథ్య గాయకులు నారాయణ గౌడ్, శివరామిరెడ్డి, పట్నం రాముడు, నాగేశ్వరరెడ్డి, న్యాయవాది అసదుల్లా, సుబ్బారెడ్డి, జానోజాగో మహబూబ్ భాష, రాఘవేంద్ర గౌడ్, నిట్టూరు సుధాకర్ రావు, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ ఉ కేర్ బ్యూటీ అస్తెటిక్స్ ట్రైనింగ్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళల ఆర్థిక స్వావలంబనకు బ్యూటీ పార్లర్ శిక్షణ.

బ్యాంకుల అండతో స్వయం ఉపాధికి బాటలు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల జిల్లాలో మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి, సొంత కాళ్లపై నిలబడటంతో పాటు కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలనే లక్ష్యంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ మరియు గౌరవ జిల్లా కలెక్టర్ సూచన మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు కేర్ బ్యూటీ ఎస్తటిక్ అండ్ ట్రైనింగ్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత బ్యూటీ పార్లర్ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు . ఇప్పటికే మొదటి బ్యాచ్‌కు చెందిన మహిళలు శిక్షణ పూర్తి చేసుకోగా, రెండో బ్యాచ్‌కు శిక్షణ కొనసాగుతోందనీ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు.



రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో కేర్ బ్యూటీ పార్లర్ నందు శిక్షణ పొందిన మహిళలకు ఇంకో రోజుల కలెక్టర్ సూచన మేరకు స్వయం ఉపాధి అవకాశాలు, బ్యాంకు రుణాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రామకృష్ణ డిగ్రీ కళాశాల బ్రాంచ్ మేనేజర్ రవీంద్రబాబును ఆహ్వానించారు.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా శాఖ సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించారు.

కేర్ బ్యూటీ అస్తెటిక్స్ ట్రైనింగ్ సెంటర్ మొదటి వార్షికోత్సవం పూర్తి అయిన సందర్భంగా నిర్వాహకులకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు ఉస్మాన్ బాషా మాట్లాడుతూ.. మహిళలకు ఉచితంగా బ్యూటీ పార్లర్ శిక్షణ అందించడం అభినందనీయమన్నారు. శిక్షణ పొందిన మహిళలు కేవలం సర్టిఫికెట్లకే పరిమితం కాకుండా, నేర్చుకున్న నైపుణ్యాలను ఆచరణలో పెట్టి సొంతంగా బ్యూటీ పార్లర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదిగేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ రవీంద్రబాబు మాట్లాడుతూ.. వృత్తి నైపుణ్యాలు కలిగిన మహిళలు బ్యాంకుల సహకారంతో రుణాలు పొందుతూ సొంత వ్యాపారాలు ప్రారంభించుకోవచ్చని వివరించారు. బ్యాంకింగ్ రుణ సదుపాయాలు, వాటి వినియోగం, స్వయం ఉపాధి రంగంలో ముందుకు వెళ్లేందుకు అవసరమైన ఆర్థిక అంశాలపై అవగాహన కల్పించారు.

కేర్ బ్యూటీ ఎస్తటిషియన్, న్యూట్రిషనిస్ట్ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ.. ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు నైపుణ్య శిక్షణ అందించి, వారి జీవితాల్లో మార్పు తీసుకురావడమే తమ లక్ష్యమన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని ఆకాంక్షించారు.

ప్రొఫెషనల్ బ్యూటీషియన్ వసంత మహిళలకు శిక్షణకు సంబంధించిన వృత్తిపరమైన అంశాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు ఉస్మాన్ బాషా, డీఎఫ్ఓ అబ్దుల్లా, కేర్ బ్యూటీ పార్లర్‌కు చెందిన రెండో బ్యాచ్ శిక్షణార్థి మహిళలు, మొదటి బ్యాచ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు పాల్గొన్నారు.

మహిళలకు శిక్షణతో పాటు బ్యాంకింగ్ సహకారం, స్వయం ఉపాధిపై అవగాహన కల్పించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి ఆర్థిక స్వాతంత్ర్యం దిశగా నడిపించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తతే శ్రీరామరక్ష.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లా ధృవీకరించకుండా ఎలాంటి రుసుములు చెల్లించవద్దని తెలిపారు.



ప్రజలు, విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల నందు విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత ఇటీవల కాలంలో ఎక్కువగా ఎదుర్కొంటున్న వివిధ రకాల ఆన్లైన్ మోసాలపై సైబర్ క్రైమ్ సిబ్బంది విస్తృతంగా అవగాహన కల్పించారు.

ఆన్లైన్ లోన్ యాప్ మోసాలపై అవగాహన

అత్యవసర సమయంలో సులభంగా రుణాలు ఇస్తామంటూ గుర్తుతెలియని లోన్ యాప్ల ద్వారా వ్యక్తిగత వివరాలు, ఫోన్ కాంటాక్టులు, ఫోటోలు సేకరించి అనంతరం వేధింపులకు పాల్పడే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని యాప్లను డౌన్లోడ్ చేసుకోవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ ఇవ్వవద్దని తెలిపారు.

ఉద్యోగాల పేరుతో మోసాలు

ఇంట్లో నుంచే భారీ జీతంతో ఉద్యోగం, విదేశీ ఉద్యోగం, ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామంటూ ముందుగా డబ్బులు చెల్లించాలని కోరే మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఉద్యోగ ప్రకటన నిజమైనదో కాదో అనుమానాస్పద పెట్టుబడి ఆఫర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మార్ఫింగ్ ఫోటోలతో బెదిరింపులు

మహిళలు, యువతుల ఫోటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేస్తామని బెదిరించడం, డబ్బులు డిమాండ్ చేయడం వంటి సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ఇలాంటి ఘటనలు ఎదురైతే భయపడకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.

'డిజిటల్ అరెస్ట్' పేరుతో మోసాలు

పోలీసులు, సీబీఐ, కస్టమ్స్, కోర్టు అధికారులు అంటూ వీడియో కాల్స్ చేసి మీపై కేసు నమోదైందని, అరెస్ట్ చేస్తామని బెదిరించి డబ్బులు బదిలీ చేయించుకునే 'డిజిటల్ అరెస్ట్' మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నిజమైన పోలీసు అధికారులు వీడియో కాల్ ద్వారా అరెస్ట్ చేయడం లేదా బెదిరించి డబ్బులు బదిలీ చేయించడం జరగదని స్పష్టం చేశారు.

ఇంపర్సనేషన్ మోసాలపై హెచ్చరిక

కుటుంబ సభ్యులు, స్నేహితులు, పోలీసు అధికారులు, బ్యాంకు సిబ్బంది లేదా ఇతర ప్రముఖుల పేర్లు, ఫోటోలు ఉపయోగించి నకిలీ సోషల్ మీడియా ఖాతాలు సృష్టించి డబ్బులు అడిగే మోసాల గురించి వివరించారు. ఎవరైనా అత్యవసరంగా డబ్బులు అడిగితే ముందుగా ఫోన్ చేసి వారి గుర్తింపును నిర్ధారించుకోవాలని సూచించారు.

విద్యార్థులకు ముఖ్యమైన సైబర్ భద్రత సూచనలు

తెలియని లింకులపై క్లిక్ చేయవద్దు.

ఓటిపి, పిన్, సి వి వి పాస్వర్డ్లు ఎవరికీ చెప్పవద్దు.

అనుమానాస్పద యాప్లను డౌన్లోడ్ చేయవద్దు.

సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు, ఫోటోలను జాగ్రత్తగా షేర్ చేయాలి.

తెలియని వ్యక్తుల వీడియో కాల్స్, ఫ్రెండ్ రిక్వెస్టుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని చెప్పే ఆఫర్లను నమ్మవద్దు.

బ్యాంకు ఖాతా వివరాలు, యూపీఐ, పిన్ వంటి రహస్య సమాచారాన్ని ఎవరికీ వెల్లడించవద్దు.

మోసానికి గురైతే వెంటనే స్పందించాలి

సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా సైబర్ క్రైమ్ హెల్ప్లైన్ 1930కు సమాచారం అందించాలని, అలాగే సంబంధిత పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని సూచించారు. మోసం జరిగిన వెంటనే స్పందించడం ద్వారా డబ్బును నిలిపివేసే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.

"సైబర్ నేరాలను అరికట్టడంలో అప్రమత్తతే ప్రధాన ఆయుధం. విద్యార్థులు, యువత సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ, ఆన్లైన్లో ప్రతి లావాదేవీ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి" అని అధికారులు సూచించారు.

నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రజలు, విద్యార్థులు సైబర్ నేరాల బారిన పడకుండా నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ తో పాటు ఈశ్వర్, రాకేష్, అమీర్, శ్రీనివాసులు, కృష్ణమూర్తి మొదలగు జిల్లా సైబర్ క్రైమ్ బృందం పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం,హక్కుల రక్షణ కోసం, ప్రభుత్వ మరియు ప్రజల ఆస్తుల పరిరక్షణ కోరుతూ చలో ఢిల్లీ సీఐటీయూ.

పల్లె వెలుగు నంద్యాల రూరల్.దేశవ్యాప్తంగా యావత్ కార్మిక వర్గం హక్కుల కోసం డిసెంబర్ 1 2 3 తేదీలలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని



చేపడుతున్నట్లు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ఉద్యోగులు కార్మికులు పాల్గొనాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు పిలుపునిచ్చారు స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశం అనంతరం పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ముందుగా జరిగిన సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు వి యేసురత్నం అధ్యక్షత వహించగా ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లయ్య, కే మహమ్మద్ గౌస్, షేభారాణి,నిర్మల,గురుస్వామి,జిల్లా కార్యదర్శులు లక్ష్మణ్, బాల వెంకట్, రామ్ నాయక్, శివరాం, రమణకుమారి, నాగమణి లు పాల్గొనడం జరిగింది.

అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ కార్మిక హక్కుల నారించే నాలుగు లేబర్ కోర్సును రద్దు చేయాలని 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కార్మికులందరికీ కనీస వేతనం 42,000గా నిర్ణయించి అమలు చేయాలని స్కీమ్ వర్కర్లైన అంగన్వాడీ ఆశా మధ్యాహ్న భోజనం అదేవిధంగా జాతీయ ఆరోగ్య మిషను సర్వ శిక్ష అభియాన్ గ్రామీణ ఉపాధి తదితర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ స్కీములో పనిచేస్తున్న వారందరినీ కార్మికులుగా గుర్తించి కార్మిక చట్టాలు అమలు చేయాలి వివిధ ప్రభుత్వ శాఖలు సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని, రెగ్యులర్ చేయాలని హమాలీ ఆటో ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్, హకర్స్, గిగ్ వర్కర్లు వంటి అసంఘటితరంగా కార్మికులందరికీ సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు . రిటైర్ అయిన కార్మికులకు కనీస పెన్షన్ 21,000గా నిర్ణయించి అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలలో, శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మరియు ప్రజల ఆస్తులను కార్పొరేట్లకు కట్టబెట్టే చర్యలను ఆపాలని, భూమి,నీరు- అడవులపై ప్రజల హక్కులను పరిరక్షించాలని కోరుతూ ఈ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిసెంబర్ 1,2,3 తేదీలలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని సిఐటియుగా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ చలో ఢిల్లీ కార్యక్రమంలో లక్షలాదిమంది కార్మికులు పాల్గొన నున్నారని అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలైనా సంపద సృష్టికర్తలైన కార్మిక వర్గం పరిస్థితి ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదని మరింత దుర్భరంగా మారుతుంది అన్నారు. శతాబ్దాల పాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నేటికీ నాలుగు లేబర్ కోడులుగా కుదింపు చేసి కార్మికులకు హక్కులు లేకుండా పెట్టుబడుదారులకు కార్పొరేట్ సంస్థలకు నయా బానిసలుగా చేసే విధానాలను సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, కార్మికుల సంక్షేమం కంటే పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు ప్రయోజనాలే ముఖ్యంగా చేస్తున్న మోడీ ప్రభుత్వానికి హెచ్చరికను చేయడం కోసం జరుగుతున్న ఈ పోరాటాన్ని ప్రజలందరూ గమనించి రాబోయే కాలంలో మోడీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపే రీతిలో ప్రజలందరూ సమయత్వం కావాలని పిలుపునిచ్చారు.

ఓటరు జాబితా ప్రాముఖ్యత, ఓటు హక్కు వినియోగంపై విద్యార్థుల్లో అవగాహన.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఓటరు కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాలు నందు ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీల కార్యక్రమంను డి ఆర్ ఓ రాము నాయక్ జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి శ్రీకాంత్ రెడ్డి, మనోహర్, సూపర్డెంట్ ఎలక్షన్ సెల్ తో కలసి నిర్వహించారు . ఈ పోటీలను ఒక్కో విద్యా సంస్థ నుంచి ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేశారు. అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన 10 మంది విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. డి ఆర్ ఓ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రాముఖ్యత, ఓటు హక్కు వినియోగంపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. వ్యాసరచన పోటీల్లో ఓటరు జాబితా ప్రాముఖ్యత , ఓటు హక్కు ప్రాముఖ్యత అనే అంశాలను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ క్విజ్ పోటీల్లో భాగంగా విద్యార్థులకు 50 ప్రశ్నలతో పరీక్ష నిర్వహించామన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన 10 మంది విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన తేదీని త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, ఎన్నికల ప్రక్రియ, ఓటు హక్కు పట్ల అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.



అన్నదానానికి రూ.1.05 లక్షల విరాళం



మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో నిత్యం భక్తుల కోసం అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి నంద్యాలలోని శ్రీ వెంకటేశ్వర పాలిమర్స్ సంస్థ వారు రూ.1.05లక్షలు విరాళంగా అందజేసినట్లు ఆలయ ఏఈవో మధు తెలిపారు బుధవారం దాతలు ఆలయానికి చేరుకొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.విరాళాలు అందజేసిన దాతలను వేద పండితులు శేష వస్త్రాలతో సత్కరించి వేద ఆశీర్వచనాలు చేశారు. అనంతరం ఏఈవో స్వామివారి జ్ఞాపికతో పాటు, బాండు, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య పాల్గొన్నారు.

నంద్యాలలో ఘనంగా 70వ రాష్ట్రస్థాయి అండర్-19 ఫెన్సింగ్ క్రీడా పోటీలు ప్రారంభం.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాలలో బుధవారం ఘనంగా 70వ రాష్ట్రస్థాయి అండర్-19 ఫెన్సింగ్ క్రీడా పోటీలు ఎజ్పీఎఫ్ సెక్రటరీ విజయభాస్కర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగరాజుల ఆధ్వర్యంలో ప్రారంభం అయ్యాయి. ఈ పోటీలకు ముఖ్యఅతిథులుగా డా.రామకృష్ణారెడ్డి, విశిష్ట అతిథులుగా డీఐఈఓ



శంకర్నాయక్, సీఐ శ్రీరాములు, ఎస్పీజీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్ హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీడీలు నర్సప్ప, రియాజ్ ఉద్దీన్, షర్మిల, టెక్నికల్ అబ్జర్వర్స్, వ్యాయామ ఉపాధ్యాయులు, ఆయా కళాశాలల పీడీలు, 13 జిల్లాల నుండి వచ్చిన 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని, సమర్థత, ఆత్మస్థర్యంగా వస్తుందన్నారు. క్రీడల్లో రాణించిన వారికి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని, ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సూచించారు. నంద్యాల క్రీడను ప్రోత్సహిస్తుందని, అనేక క్రీడాంశాల నిర్వహణకు వేదిక కావడం సంతోషంగా ఉందన్నారు. క్రీడల్లో పాల్గొనే ప్రతి క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని, గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని, ఉత్సాహంగా ఉండాలని కోరారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరచి జాతీయ స్థాయిలో రాణించాలని పేర్కొన్నారు.

ప్రమాణ స్వీకారం ప్రశాంతంగా జరుపుకోవాలి

రుద్రవరం. పల్లె వెలుగు : ఈ నెల 19వ తేదీ గురువారం రుద్రవరంలోని మండల ప్రజా



పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ఎంపీటీసీలు, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక మరియు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, రుద్రవరం మండలంలో ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్లు, పరిశీలన జరుగుతున్నందున ఎన్నికల కోడ్ మరియు సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ (144 సీఆర్పీసీ), 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నాయన్నారు. కావున ప్రమాణ స్వీకారానికి వచ్చే ఎన్నికైన ఎంపీటీసీలు, వారి వెంట ఎక్కువ సంఖ్యలో జనాలను, అభిమానులను తీసుకుని రావద్దన్నారు. గుంపులుగా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాకూడదన్నారు. ప్రమాణ స్వీకారానికి ముందు మరియు అయిపోయిన తర్వాత వెళ్లేటప్పుడు ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు, సభలు నిర్వహించకూడదన్నారు. విజయోత్సవ ఆనందంలో బాణసంచా, టపాసులు పేల్చకూడదన్నారు. రాజకీయ పార్టీల గుర్తులు, కండువాలు పెట్టుకోవడం వంటి ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు చేయరాదన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని అందరూ తప్పకుండా పాటించాలన్నారు. పై సూచనలను అందరూ పాటించి పోలీసులకు సహకరించాలన్నారు. చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని ఎస్సై హెచ్చరించారు.

అస్తవ్యస్తంగా జల్ జీవన్ పనులు.. తాగునీటి కోసం ప్రజల ఇబ్బందులు..

ప్రమాదకరంగా మారిన గుంతలు

మహానంది, పల్లె వెలుగు మహానంది గ్రామంలో జల్ జీవన్ పనులు ప్రారంభం చేసినప్పటి నుండి కాలనీ వాసులకు నీటి కష్టాలు మొదలయ్యాయి.మహానందిలోని ఈశ్వర్ నగర్ కాలనీ నందు వీధివీధిన కాలనీవాసులు బయటకు రావటానికి కూడా కష్టతరంగా మారింది. కాలనీ వాసులు ఎక్కడపడితే అక్కడ పైప్ లైన్లు పగిలిపోవడంతో త్రాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఒక వీధి పూర్తిగా చేసి







మరొక వీధికి వెళ్లకుండా, ఎక్కడపడితే అక్కడ కాలువలు తీశారన్నారు. దీంతో పైపులైన్లు పగిలి 20 రోజులుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. అధికారులకు తెలిపిన పట్టించుకోకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లీకైన పైపులైన్లను మరమ్మతులు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com